కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 02, అక్టోబర్ 2025 16 పేజీలు




## కాంగ్రెస్,బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే అర్హత లేదు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పోటీ చేస్తుంది**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు**

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైందనీ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తెలిపారు..బుధవారం కరీంనగర్

# స్థానిక రిజర్వేషన్లతో లీడర్ల అసంతృప్తి..!

బీర్‌పూర్, ప్రభాతవార్త
జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో రాజకీయం రసవత్తరంగా సాగుతుంది. అందరి అంచనాలను తలకిందులుగా చేస్తూ నాయకుల రాజకీయ భవిష్యత్తు పైన రిజర్వేషన్ల నీలి నీడలు కమ్ముకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లు లోకల్ లీడర్ల తల రాతలను మార్చేశాయి. గంపెడాశతో ఏళ్లుగా ఎదురు చూస్తున్న లీడర్లకు రిజర్వేషన్ల మార్పుతో నిరాశే మిగిలింది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే,

2లో..

- పదవులపై ఆశలు తుంచిన రిజర్వేషన్లు ..
- రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమేన..?
- తప్పిన నాయకుల అంచనాలు ..
- ఎవరికి మద్దతు ఇవ్వాలని మల్లగుల్లాలు పడుతున్న సీనియర్ నాయకులు ..
- రబ్బర్ స్టాంపు పోటీదారుల కోసం వెతుకులాట..
- పదవులు లేకున్న ప్రాబల్యం తగ్గకుండా ముందు జాగ్రత్తలు ..







గ్రామాల్లో రాజకీయ వేడితారుమారైన నాయకుల జాతకాలు

ఆశావాహుల ఆరాటాలు షురూ

2వ పేజీలో...

గెలుపు గుర్రాలపై పార్టీల వెతుకులాట

రగులుతున్న పల్లె రాజకీయం










## కాంగ్రెస్,బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే అర్హత లేదు

(మొదటి పేజీ తరువాయి..)

పార్లమెంట్ కార్యాలయంలో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..మొదట జడ్పీటీసీ అభ్యర్థులను డిక్లేర్ చేసి,బిఫాం ఇవ్వనున్నట్లు తెలిపారు.వార్డు మెంబర్ నుంచి జడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందన్నారు. అత్యధిక స్థానాలను సాధిస్తామన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు.స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని,కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాలను దెబ్బతీశారనీ ఆరోపించారు.నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించారన్నారు.తాజా మాజీ సర్పంచులు పడిన యాతన వర్ణనాతీతమన్నారు. పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితి తెచ్చారనీ విమర్శించారు.కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసిందన్నారు.రైతు భరోసా ఇయ్యడం లేదన్నారు.కానీ బిజెపి ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద క్రమం తప్పకుండా రైతుల అకౌంట్లో నిధులు జమ చేస్తోందన్నారు. ఉచితంగా బియ్యం అందిస్తోందన్నారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని చెప్పారు.రోడ్లు, నర్సరీలు, ఇంటింటికీ నీళ్లు సహ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో జరుగుతున్నవనీ స్పష్టం చేశారు.బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తే,కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తోందనీ విమర్శించారు.బిజెపి మాత్రం అభివృద్ధిపైనే మాట్లాడుతోందన్నారు. బీజేపీని ప్రజల ఆదరించాలని కోరారు. గ్రామాలకు రూ.40 వేల కోట్లు ఎరువుల పేరుతో సబ్సిడీ ఇస్తోందన్నారు.ఎరువుల పంపిణీ చేతగాక, కృతిమ కొరతకు పూర్తి బాధ్యులు కాంగ్రెస్ అని ఆరోపించారు.మొన్ననే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. ఖరీఫ్ సీజన్ లో పూర్తిస్థాయిలో ఎరువులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.బిజేపిని గెలిపిస్తే కేంద్ర నిధులు తీసుకొస్తాం,గ్రామాలు బాగుపడాలంటే బీజేపీని గెలిపించండన్నారు. 42 శాతం రిజర్వేషన్ల సవరణ అప్పుడే చేస్తే ఈ సమస్య వచ్చేది కాదన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి లేదు కాబట్టే రెండేళ్ల జాప్యం చేశారన్నారు.హైకోర్టు ఆదేశించినందునే తప్పనిసరై ఇష్టం లేకపోయినా,కేంద్ర నిధుల కోసమే ఎన్నికలు నిర్వహిస్తున్నారనీ చెప్పారు.బిజెపి బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందమారి.ఎన్నికలు జరగాలన్నదే బిజెపి అభిమతమన్నారు.కోర్టుకు కాంగ్రెస్ నేతలే వెళ్లినట్లున్నారనీ తెలిపారు.దేశంలో రిజర్వేషన్లకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో అనేక సామాజిక సమస్యలుంటాయి,రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని తెలిపారు.రాష్ట్రంలో బీసీఈ ముస్లింలకు సంబంధించినదే అన్నారు.ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కు మాత్రమే ఆనాడు పరిమితం చేశారు. కానీ ఈనాడు వాళ్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు,ఈ విషయంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందన్నారు.స్థానిక ఎన్నికలపై కోర్టు ఏ విధంగా స్పందిస్తోందో వేచి చూడాలన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ అవినీతి పాల్పడిందన్నారు. ఈ ప్రాజెక్టుపై మొత్తం విచారణ చేయాలి,కానీ మేడిగడ్డ, సుందిళ్లకే పరిమితం చేయడం సరికాదన్నారు.ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక ప్రకారం వాటిని రిపేర్ చేయాలన్నారు.పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేకం,పార్టీని వీడేటప్పుడు రాజీనామా చేయాలన్నదే పార్టీ అభిప్రాయం అని తెలిపారు. ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. పదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం 04 00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసు రమర్దినిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్ధిధాత్రి దుర్గక్రమంలో భోధయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోను అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం అమ్మవారికి వసంతోత్సవం, సాయంకాలం పుష్పరథ సేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ రోజు మధ్యాహ్నం గంటలు 1200లకు నవరాత్ర మహోత్సవాల పూర్ణాహుతి జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగరావు కుటుంబ సమేతంగా మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా మరియు వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, దేవాలయ ఛైర్మన్ డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## స్థానిక రిజర్వేషన్లతో లీడర్ల అసంతృప్తి..!

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్సీ అనుచరులుగా గుర్తింపు పొంది గ్రామ మండల స్థాయిలో వరపతి సంపాదించిన లీడర్లకు ఈ రిజర్వేషన్లు మింగుడు పడటం లేదు. వరుస ఓటములతో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు ఈసారైనా సింపతితో బయటపడుతం అనుకున్నారు. మరికొందరేమో ఉన్నత స్థాయి పదవులకు పోటీలలో నిలబడటం అనుకున్నారు. ఇంకొందరైతే రెండు మూడు సంవత్సరాల నుంచి జనం మధ్య ఉంటూ మంచి చెడు అశుభ శుభ కార్యాలు అన్నిటికి ముందుంటా వస్తున్నారు. ఇకపోతే జెడ్పిటిసి ,ఎంపీపీ పదవులలో పోటీగా ఉందామనుకున్నా వారి సంగతి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రిజర్వేషన్ల మార్పుతో మండలంలో అన్నిచోట్ల కాస్త గుర్తింపు పొందిన లీడర్లు అంతా పోటీపై ఆశలు వదులుకున్నారు. గత రెండు రోజులుగా రిజర్వేషన్ల చుట్టూ తిరుగుతున్న పాలిటిక్స్ పై వార్త గ్రౌండ్ రిపోర్ట్.

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ , జెడ్పి చైర్మన్ చుట్టూ ప్రదక్షణలు ..

మండల స్థాయిలో ఇంతకాలం కీలకంగా ఉండి స్థానిక బరిలో నిలవాలి అనుకున్న లీడర్లకు రిజర్వేషన్ల మార్పు మింగుడు పడటం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రౌండ్ వర్క్ చేసుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల మార్పుతో వారంతా పోటీకి దూరం కావలసిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మండలంలోని నాయకులు ఇదివరకే తమ తమ నాయకులను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.

### బీఫాం కోసం అధికార పార్టీలో రెండు వర్గాల మధ్య తీవ్ర పోటీ ..

మండలంలో ఎటువైపు చూసిన అధికార పార్టీ బలంగా ఉండటంతో గెలుపు అవకాశాలు కూడా అధికార పార్టీ నాయకులకు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని భావించి అధికార పార్టీ నుండి పోటీ చేయడానికి నాయకులు పోటీ పడుతున్నారు. మరోవైపు పోటీ చేయబోయే నాయకులకు ఎంపీటీసీ జడ్పిటిసి లకు సంబంధించి బి ఫాం లను అందుకున్న వారే పార్టీ గుర్తుపై పోటీ చేసే అవకాశం ఉంది. రెండు వర్గాలుగా అధికార పార్టీ నాయకులు




విడిపోవడంతో మాజీ మంత్రి ,ఎమ్మెల్యే వర్గాలలో ఎవరికి బీఫాం లు ఇస్తారని..? ఏ నాయకులు బీఫాములను అందుకుంటారని పార్టీ బి ఫామ్‌లు రానివారు ఏం చేస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఒకవేళ ఈ రెండు వర్గాల్లోని వారు ఎవరికివారు పోటీ చేస్తే మరొక పార్టీకి విజయ అవకాశాలను చేజేతులా కల్పించిన వారు అవుతారని అంటున్నారు. మండలంలో రెండు వర్గాల వారు కలిసి పోటీ చేస్తే అధికార పార్టీకి ఎదురు లేకుండా అన్ని గ్రామాలలో ఏకచత్రా ధిపత్యంగా అధికార పార్టీ పోటీదారులకు విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయి..

### అవకాశం అందిపుచ్చుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్,బిజెపి.

మండలంలో అధికార పార్టీలో రెండు వర్గాలలో నడుస్తుండటంతో బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు అధికార పార్టీలోని అనైక్యతను తమకు అనుకూలంగా మార్చుకొని తమ నిలబెట్టబోయే అభ్యర్థి విజయాన్ని ఖాయం చేసుకోవాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇప్పటికే ఈ రెండు పార్టీల తరపున ఎంపీపీ జడ్పిటిసి క్యాండిట్ల నియామకంలో ఒక నిర్ణయానికి వచ్చినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.

### సీనియర్ నాయకుల రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకమేనా..?

మండలంలో వెలువడిన రిజర్వేషన్లతో స్థానిక నాయకులలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ రిజర్వేషన్ల లో అవకాశం కలిసి రాకపోవడంతో చాలామంది సీనియర్ నాయకుల పదవులపై ఆశలు తుంచి వేసాయి. దీంతో వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయింది వారి అంచనాలు తప్పయని కార్యకర్తల వద్ద వాపోతున్నట్టు తెలుస్తుంది. ఇన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడినామని ఇప్పుడు పదవులు లేకపోతే ఎలా అని సరైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని ఇప్పుడు ఎవరికి మద్దతు ఇవ్వాలని ఎవరికి మద్దతు ఇవ్వడం ద్వారా తమ ప్రాబల్యం తగ్గకుండా జాగ్రత్త పడవచ్చని సీనియర్ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నట్టు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

రబ్బర్ స్టాంపు పోటీదారుల కోసం వెతుకులాట. .ఏది ఏమైనా మండలంలోని ఆయా గ్రామాల సీనియర్ నాయకులకు తమకు రిజర్వేషన్ కలిసి రాకపోయినా పదవులు లేకపోయినప్పటికి మండలంలో గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయలో తమ ప్రాబల్యం తగ్గకూడదని పదవి లేకపోయినా షాడో లీడర్ గా అధికారం గుప్పిట్లో ఉంచుకోవాలని ముందు జాగ్రత్త పడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇందుకోసం అన్ని పార్టీలలో నాయకులు రిజర్వేషన్లు అనుకూలంగా ఆయా గ్రామాలలో తమ అనుచరులుగా ఉన్నవారు తమ మాట చెబితే వినేవారు పార్టీకి విధేయులుగా ఉండేవారు, పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న వారు సీనియర్ నాయకులు తమ మాట జవదాతకుండా ఉండే వారు అవసరమైతే రబ్బర్ స్టాంప్ లా ఉండే పోటీదారుల కోసం తీవ్రంగా జల్లెడ పడుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో జడ్పిటిసి ఎంపీపీ స్థానాలు ఎస్టి వర్గానికి రిజర్వుడు కావడంతో ఈ వర్గం నుండి సరైన పోటీ దారులు గెలుపు గుర్రాల కోసం ఆయా పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. కోర్టు తీర్పు పైన ఉత్కంఠ ..

స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటించినప్పటికీ రిజర్వేషన్ల పైన కోర్టు తీర్పు 8వ తేదీ న వెలువడాల్సి ఉండటంతో కోర్టు తీర్పు తర్వాతనే ఆయా పార్టీల నుండి పోటీదారులు ఎవరెవరు ఉంటారు ? ఎవరు ఎవరికి మద్దతిస్తారు ? ఎవరు ఏ పార్టీలోకి జంపు చేస్తారు? అనే ఉత్కంఠకు తెరపడనుంది. కోర్టు తీర్పు వచ్చే వరకు ఎదురు చూస్తూ ఆయా పార్టీల గురించి పోటీ దారులు గురించి సాయంత్రం అయిందంటే చాలు ఎక్కడ నలుగురు కలిసినా ఎవరికి నచ్చినట్టు వారు ఎవరికి తోచిన విధంగా వారు వారి అభిప్రాయాలతో స్థానిక సంస్థల గురించి గెలుపు ఓటముల గురించి ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలను చేస్తూ చర్చలు కొనసాగిస్తున్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మవిజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం, ఆరోగ్యం నింపాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు.

## దసరా వేడుకలు, ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకుందాం

ఎన్. వెంకటేష్ '

'ఏ సి పి " మామ్నూర్.

ప్రభాతవార్త గీసుకొండ.

జరగబోయే దసరా వేడుకలతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలు ,సజావుగా జరుపుకోవాలని మామునూర్ ఏసిపి తెలిపారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం మండలములో ఈ సమావేశంలో 21 గ్రామాల మరియు 15, 16 డివిజన్లోని పెద్దలతో పాటు, వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ గారు మాట్లాడుతూ పండుగ వేళ కాని, ఎలక్షన్లు జరుగుతున్నప్పుడు కానీ గ్రామాలలో గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై పోలీసుల నిఘ ఎల్లవేళలా ఉంటుందని, పండుగ వేళ, గ్రామాలలో డీ జే లు పెట్టి శబ్ద కాలుష్యానికి పాల్పడిన మేము వారిని సహించేది లేదు అన్నారు. మేము మా పోలీస్ సిబ్బంది అహర్నిశలు ప్రజల శ్రేయస్సు కొరకే పాటు పడుతామన్నారు. అన్ని వేళల ప్రజలకు రక్షణను ఏర్పాటు చేయడమే మా ధ్యేయ మని అన్నారు. కావున అందరూ కలిసికట్టుగా ఎలక్షన్లను ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా నిర్వహించుకోవాలి అన్నారు. దానికి మా వంతు కృషి మేము చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, అనిల్ కుమార్, కుమార్, రోహిత్, విజయ రాజు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులపై ఇసుక మాఫియా దాడి..?

కోరుట్ల, ప్రభాతవార్త :






కోరుట్ల పట్టణ శివారులో రెవెన్యూ అధికారులపై ఇసుక మాఫియా నిర్వాహకులు మంగళవారం రాత్రి దాడి జరిగినట్లు సమాచారం..? పట్టణ శివారులో గల కావేరి గార్డెన్ నాగులపేట రోడ్డు వెళ్లే ప్రాంతంలో మంగళవారం రాత్రి రెవెన్యూ అధికారులు ఇసుక తరలింపు జరుగుతుందన్న సమాచారం మేరకు ఇసుక తరలింపును అడ్డుకునేందుకు తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో నాగులపేట నుండి కోరుట్ల కు ఒక టిప్పర్లో ఇసుక తరలిస్తున్న టిప్పర్ను ఆపారు. ఈ క్రమంలో టిప్పర్ లో ఉన్న వారితో పాటు ఇసుక మాఫియా నిర్వాహకులు కొందరు రెవెన్యూ అధికారులపై దాడి చేపట్టారు. దాడి నుంచి తేరుకున్న రెవెన్యూ అధికారులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆ టిప్పర్ను స్వాధీనం చేసుకొని కోరుట్ల బస్ డిపోకు తరలించారు. ఇంత దాడి జరిగినప్పటికీ రెవెన్యూ అధికారులు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయకపోవడం కొసమెరుపు. రెవెన్యూ అధికారుల దాడి విషయంలో కోరుట్ల ఎస్సై చిరంజీవి కేసు అయ్యిందా అని అడుగగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. ప్రతి రోజు రాత్రి సమయంలో రెవెన్యూ అధికారులు ఇసుక తరలింపు వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు సైతం గుప్పిస్తుండగా.. డబ్బులు తీసుకొని మళ్లీ వాహనాలను ఎందుకు వాహనాలను ఆపుతున్నారంటూ దాడి చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం..? ప్రభుత్వ అధికారులకే రక్షణ లేకుండా జరిగిన దాడి విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు.

## టూవీలర్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరికీ తీవ్ర గాయాలు

స్పందించని హెచ్ కె ఆర్ అంబులెన్స్ 108

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలైనా ఘటన బుధవారం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ కేశపురం గ్రామానికి చెందిన వెంకటస్వామి లక్ష్మీ లు ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళ్తున్నారు ఇదే క్రమంలో కరీంనగర్ వెళ్తున్న టీఎస్ 21 కే 8889 గల కారు ఢీకొంది దీంతో తీవ్రగాయాల పాలైన క్షతగాత్రులను తరలించడానికి హెచ్ కె ఆర్ అంబులెన్స్ 108 అంబులెన్స్ సకాలంలో స్పందించకపోవడంతో గంటపాటు రోడ్డుపైనే తీవ్ర రక్త స్రావంతో పడి ఉన్నారు. స్థానికులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించే క్రమంలో అక్కడికి చేరుకున్న హెచ్ కె ఆర్ అంబులెన్స్ సిబ్బంది తీసుకెళ్లారు.

## సోలార్ ప్లేట్లు బ్యాటరీలను ఎత్తుకెళ్లిన దుండగులు

ప్రభాతవార్త కోనరావుపేట:

కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన రామిడి రవి, బొడ్డు రాజయ్య అనే రైతుల పంట పొలాల్లోని సోలార్ ప్లేట్లు బ్యాటరీలను మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. అడవి జంతువుల నుండి పంట పొలాలను రక్షించుకోవడానికి సోలార్లు అమర్చే వాటిని దుండగులు ఎత్తుకెళ్లారని రైతులు వాపోయారు. వీటి విలువ సుమారు 50వేలు ఉంటాయని రైతులు వాపోయారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే దుండగులను పట్టుకుంటామని ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## బిజెపి మండల కమిటీ ఎన్నిక జరిగేనా

జాప్యం పై నాయకులు కార్యకర్తలు నిరాశ

ప్రభాతవార్త- పెద్దపల్లి

2029 ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వస్తామని కలలుగని బిజెపి పార్టీ కొన్ని మండలాల కమిటీలను కూడా పూర్తి చేయడం చేయలేదుఎలిగేడు బిజెపి మండల కమిటీని ప్రకటించకపోవడంతో నాయకులు కార్యకర్తలు నిరాశ నిస్పృలతో ఉన్నారుబిజెపి పెద్ద పెల్లిలో గ్రూపు రాజకీయాలు ఎలిగేడి మండలాన్ని ఎవరు పట్టించుకోకపోవడం లేదని వాదనలు బలంగా ఉన్నాయి జిల్లా అధ్యక్షుడు హైదరాబాద్ కి పరిమితం ఎలిగేడు మండల బిజెపి నాయకులపై మంచి అభిప్రాయం లేకపోవడం కూడా జాప్యం జరుగుతుందని విశ్వాసనీయ సమాచారం స్థానిక సంస్థల్లో జరిగే ఎన్నికలకు బిజెపి నుంచి పోటీ చేసే అభ్యర్థులు కూడా కరువున్నారని వాదనలు బలంగా ఉన్నాయి

## జెడ్పిటిసి రేసులో ఒకే ఒక్కడు

టికెట్ కేటాయిస్తే గెలుపు నల్లేరు మీద నడకే

ప్రభాతవార్త-పెద్దపల్లి



స్థానిక సంస్థల రిజర్వేషన్లు అధికారులు ప్రకటించడంతో ఎలిగేడు జడ్పిటిసి ఓసి రిజర్వేషన్ ఖరారు చేయడంతో టిఆర్ఎస్ జెడ్పిటిసి టికెట్ రేసులో సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి స్రవంతి మోహన్రావు ఒకే ఒక్కడు ఉన్నాడు పోటీ లేకపోవడంతో పార్టీ టికెట్ కేటాయిస్తే తనకున్న గ్రామాల పరిచయాలు పది సంవత్సరాలుగా మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా గెలిచే అవకాశాలు ఉంటాయనేది ప్రజల అభిప్రాయం కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై క్యాడర్ను సమన్వయం చేసి ధర్నాలు రాస్తారోకాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన తానుపర్తి మోహన్రావుకు పార్టీ టికెట్ కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న మోహన్ రావు పార్టీ ఆదేశాల ప్రకారం ఏ కార్యక్రమాన్నైనా దిగ్విజయంగా పూర్తి చేశా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదేళ్ల తన సతీమణి ఎంపీపీగా ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేశాడు అన్ని గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలను సమన్వయపరుస్తూ పార్టీ కార్యక్రమాలను కూడా దిగ్విజయంగా పూర్తి చేశాడు కాబట్టి పార్టీ ఆలోచించి తానుపర్తి మోహన్రావుకు టిఆర్ఎస్ టికెట్ ఇస్తే అవలీలంగా గెలిపిస్తామన పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు గంటపతంగా చెబుతున్నారు పార్టీ టికెట్ కేటాయిస్తుందో లేదో వేచి చూడవలసింది.

## విద్యుత్ ప్రమాదంతో ఉద్యోగి మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి శివారులో ని 133/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో బుధవారం జరిగిన విద్యుదా ఘాతంలో విద్యుత్ సంస్థలో పనిచేసే ఆర్టిజన్ - 2 ఉద్యోగి బోడ శంకర్ రెడ్డి మృతి చెందాడు. వివరాల మేరకు... సబ్ స్టేషన్ లో ఆర్టిజన్ - 2 గా పని చేస్తున్న శంకర్ రెడ్డి బుధవారం సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేస్తున్న సమయంలో ఆయన విద్యుత్ స్తంభం పై ఎక్కిన క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి. అతనికి భార్య స్వాతి, కుమారులు రాం చరణ్, బబ్లు కలరు. శంకర్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు బంధువులు సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. అతని కుటుంబానికి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. శంకర్ రెడ్డి మృతితో రంగాపూర్ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## నేరాలు-దారుణాలు

### గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ కన్నుమూత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్టు సురేంద్ర పాల్ (57) గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. సురేంద్ర పాల్‌కు ఛాతిలో నొప్పి వచ్చి ఇంటి వద్ద ఉండగానే కుప్ప కూలిపోయాడని, దీంతో వెంటనే స్థానిక డిస్పెన్సరీ తరలించి, ప్రథమ చికిత్స అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబ సభ్యులు తెలిపారు. సురేంద్ర పాల్‌లో సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 ప్రాజెక్ట్‌లో ఈపి ఆపరేటర్‌గా విధులు నిర్వహించేవారు. మృతునికి భార్య, ఒక కుమారుడున్నారు. సీనియర్ జర్నలిస్ట్ సురేంద్ర పాల్ మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### హత్యా యత్నం కేసులో ముగ్గురు అరెస్ట్.. పరారీలో ఒకరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోదండ రామాలయ సమీపంలోని సింగరేణి క్వార్టర్స్‌లో ఆర్ఎఫ్‌సిఎల్ అవుట్ సోర్సింగ్, ఫిజిషియన్ అసిస్టెంట్ యశ్వంత్‌పై ఈ నెల 7న జరిగిన హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. ఈ కేసులో గోదావరిఖనికి చెందిన కన్నం ఛత్రపతి, నల్లగుల ప్రసాద్, అనవేని సాయితేజలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో నిందితురాలు కన్నం సంధ్య పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి కత్తి, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడానికి కృషి చేసిన క్రైమ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రమేష్, మధూకర్, శ్రీనివాస్‌లను సిఐ అభినందించారు.

## ఘనంగా ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య జన్మదిన వేడుకలు

దుర్గామాత మంటపంలో ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక దుర్గామాత మంటపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి ముద్దుబిడ్డ మన ప్రాంతవాసి మల్కా కొమురయ్య ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కరీంనగర్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించడం మనకు గర్వకారణం అన్నారు.ఆయన పెద్దపల్లి ప్రాంత అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని,భారతీయ జనతా పార్టీ లో కీలకంగా వ్యవహరించడమే కాకుండా రాబోయే రోజుల్లో వారు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అమ్మవారిని వేడుకున్నారు. జూలపల్లి మండల ప్రజలు బీజేపీ కార్యకర్తల పక్షాన మల్కా కొమురయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ వారు నిండు నూరేళ్ళు సంతోషంగా వర్ధిల్లాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము ఐలయ్య,పెద్దల ఐలయ్య,వేంసాని కొమురయ్య,కంచి శ్రీనివాస్,మెండే నర్సయ్య,మేరుగు కనకయ్య పాల్గొన్నారు.



## రైల్వే స్టేషన్ అసౌకర్యాలపై ఎమ్మెల్యే సంజయ్ కు ఫిర్యాదు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల రైల్వే స్టేషన్ అసౌకర్యాలను పరిష్కారించి అభివృద్ధి చేయాలని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు ఫిర్యాదు చేశారు. బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను కలిసిన నాయకులు పలు అంశాలపై మాట్లాడుతూ కోరుట్ల రైల్వే స్టేషన్లో అసౌకర్యంగా ఉన్న స్థితిగతులను అభివృద్ధికి నోచుకోని సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రైల్వే స్టేషన్ ను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. రైల్వే స్టేషన్ కు కల్లూరు రోడ్డు నుండి వెళ్లే రహదారి తెరిపించాలని విశాలమైన పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు డా. పేట భాస్కర్, కమ్యూనిస్టు పార్టీ నేతలు సుతారి రాములు, ఎండి ముక్రం, చింతా భూమేశ్వర్, కొంచెం శంకర్, సమీర్, మహేష్ టిఆర్ఎస్ నేతలు సయ్యద్ అన్వర్, ఎండి రహీం పాషా, భూ పెల్లి నాగేష్ సమాజ్వాద్ పార్టీ నేత ముజాహిద్, రాజశేఖర్, అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోతురాజుల విన్యాసాలతో లింగంపేటలో బోనాల సందడి

భీమారం, ప్రభాతవార్త :





అత్యంత ఉత్సాహంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకునే బోనాల పండుగ వేడుకలు భీమారం మండలంలోని లింగంపేట గ్రామంలో అంగ రంగ వైభవంగా జరిగాయి. దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళ వారం రాత్రి బోనాల పండుగ వేడుకలు కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా భక్తులు అమ్మవారి వేషధారణలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా మండపానికి తరలిరాగా, పోతురాజుల విన్యాసాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. మన్నెగూడెం ద్యావతి మహీధర్ నేతృత్వంలో జరిగిన ఈ పోతారాజుల ప్రదర్శనలు పండుగకు మరింత శోభను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అరుణ్, సాయిచరణ్, అనిల్, గణేష్, కళ్యాణ్, వంశీ పాల్గొన్నారు.



## మన్నెగూడెంలో అన్నదానం, రక్తదాతల సన్మానం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో బుధవారం రోజున సేవా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ చైతన్య గణేష్ దుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుర్గాదేవి మండపం వద్ద వరల్డ్ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా, జీర్డ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న దాతలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ "రక్తదానం చేయడం అనేది మరొకరికి జీవితాన్ని ఇవ్వడంతో సమానమని, ప్రాణాలు కాపాడేందుకు నిస్వార్థంగా ముందుకు వస్తున్న ఈ దాతల సేవానిరతి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్, భీమారం, మేడిపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి, మన్నెగూడెం గ్రామశాఖ అధ్యక్షులు గంట గంగరాజం తో పాటు నర్సింగరావు, కటుకం రమేష్, హరీష్, రాజు, గడ్డం రాజారెడ్డి, చిట్రెడ్డి శ్రీనివాస్, శ్రీ గణేష్ దుర్గా మండలి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దసరా ఏర్పాట్లు పర్యవేక్షించిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించే శమీ పూజ ప్రాంతా న్ని, సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయంలో చేపట్టే వేడుకల నిర్వహణను కోరుట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పర్యవేక్షించారు. విజయదశమి సందర్భంగా నిర్వహించే ఉత్సవ కార్యక్రమం ఏర్పాట్లను పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, శ్రీ సాయిబాబా ఆలయ చైర్మన్ బాలి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్, భూమారెడ్డి, ఆడేపు మధు, ఎం బేరి నాగభూషణం, కోట గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వినతి.

**మంగపేట అక్టోబర్1, ప్రభాత వార్త.** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కకు 2152 అతిథి అధ్యాపకుల సంఘం ములుగు జిల్లా నాయకుడు కురిమిళ్ళ శ్యామ్ వినతి పత్రాన్ని అందించారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలానికి వచ్చిన సీతక్కను కలుసుకుని కాంట్రాక్ట్ అధ్యాపకుల బదిలీలు, ఇటీవల జరిగిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకం వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలని కోరడంతో పాటు పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు విన్న సీతక్క సానుకూలంగా స్పందించారు. అతిథి అధ్యాపకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని సీతక్క హామీ ఇచ్చారు.

# కోరుట్ల వార్త

## ఆంజనేయ, పొన్నచెట్టు వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోనీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీవారు ఆంజనేయ వాహనం , స్థానిక ఆదర్శనగర్లోని అష్టలక్ష్మి దేవా లయంలో స్వామివారు పొన్నచెట్టు వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామి వారు ఆయా వాహనాలపై పురవీధుల గుండా ఊరేగగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు, బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రం, ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, శ్రీ అష్టలక్షి ్మ ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, భక్తులు మహిళలు పాల్గొన్నారు

## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని పలు దుర్గామాత మండపాల వద్ద దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పట్టణం లోని ముత్యాల వాడ ప్రాంతంలో గల ముత్యాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు, కుంకు మార్చనలు, యాగాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక త్రిశక్తి ఆలయంలో దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిషాసురమర్ధిని అలంకరణలో అమ్మవారు

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

పట్టణంలోని 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మోనికరాంబాబు, కొలువుల వెంకటేశ్వర్లుపద్మ, ఆరెపల్లి వైదూర్యంబాబు, బొళ్ల సుమలత అశోక్, చెన్నారావు నీరజ మహేందర్, తవటం వెన్నెలనిశాంత్ ,ఆరెపెల్లి అంజలిప్రుద్వి, కోళ్ల పద్మ సంపత్, గద్దె



శ్రీనివాస్, కోటేశ్వరి, హనుమకొండ సంజీవ మరియా, లక్క శ్రీకాంత్మోనిక, జేశెట్టి సౌందర్య నాగరాజు, మామిడాల అనూష, మిడిదొడ్డి రాధా బిక్షపతి గోడిశాల లత కాంతయ్య, రాళ్ల బండి రాజేందర్తివేణి, రాళ్లబండి సరోజ, కందిమల్ల ప్రవీణ, దేవండ్ల అంజమ్మ అశోక్, వంగాల కరుణ గోవర్ధన్ రెడ్డి, కోరే సునీతరమేష్, ఆవుల విజయ, లక్క శ్రీలత రాజు, రణం రజితశ్రీనివాస, గ్రీష్మమహేష్, ఆవుల రమాదేవి, ఎడ్ల సుమిత్ర సుదర్శన్, కందిమల్ల గౌతమివినయ్, కళ్ళపల్లి జయ, బానోత్ కమలమ్మ, ఆకులపల్లి రజితప్రభాకర్, అన్నబోయిన రాజు సంధ్య, కప్ప సుమల తసమ్మయ్య, దేగల ప్రియాంక, దుసారి కర్ణాకర్, విక్కీ, వినయ్, కట్ల కిషోర్, ఇప్ప గణేష్, అభిరామ్, కటకం లక్ష్మీ నారాయణ, ఉమేష్, దేవండ్ల మధు, పిట్ల రమణమ్మ, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని ధర్మతండా గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ భూక్యా వీరాసింగ్, నాయకుడు భూక్యా రాజులు కాంగ్రెస్ పార్టీ నుండి బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారిద్దరికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలంతా ఎల్లప్పుడు బిఆర్ఎస్ వైపే ఉంటారన్నారు. కార్యకర్తలు నాయకులంతా ఐక్యంగా ఉండి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపిపి జక్కు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవీందర్, ఆంగోతు వీరాసింగ్, పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, ధర్మతండా అధ్యక్షుడు భద్రునాయక్, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన లింగగిరి విద్యార్థిని

చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ విద్యార్థిని మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కడగండ్ల సురిచిత రావు గోల్డ్‌మెడల్ సాధించినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన విద్యార్థిని ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ విద్య అభ్యసిస్తుంది. కాగా యూనివర్సిటీ మాగ్నా జూలిస్ లా ఎగ్జిబిషన్ 2025 పోటీ పరీక్షలు నిర్వహించారు. ఇందులో విద్యార్థిని సైబర్ క్రైమ్ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిందన్నారు. ఈ మేరకు హైకోర్టు జడ్జి వెంకట్ రామ్‌రెడ్డి గోల్డ్‌మెడల్‌తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకుందన్నారు. కాగా గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఇలా రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినిని కుటుంబ సభ్యులు బంధువులు అభినందించారు.

## అక్కల్‌చెడలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బుధవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక యువకులు ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద రోజుకో రీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి గణేష్‌శాస్త్రీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. అలాగే గ్రామానికి చెందిన తూటి సాంబరాజు, నూకల సదయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముందుగా భక్తులు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షుడు సంకెల్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఎస్‌కె ఖయాజ్, కార్యదర్శి పెద్దమ్మల సతీష్, కోశాధికారి బోనగిరి ప్రకాష్, బోనగిరి రాకేష్, బోనగిరి ప్రశాంత్, దారబోయిన ప్రశాంత్, ముత్యం ప్రశాంత్, పెద్దమ్మల విజేందర్, అన్నెబోయిన శ్రీను, సంకెల్ల శ్రీను, కొత్త శ్రీకాంత్, ముత్యం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## బుధరావుపేటలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఖానాపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బుధరావుపేట గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర ప్రతిష్ఠింపబడిన అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం గ్రామ ప్రజలందరు అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో పాడిపశువులతో ఆనందంగా ఉండాలని అమ్మవారి దగ్గర దుర్గ భవాని యూత్ సభ్యులందరూ కలిసి హోమ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని యూత్ సభ్యులు ప్రశాంత్, నాగన్న, సాయిరాం, హేమంత్, అనీల్, వంశీ, శ్రీకాంత్, రంజిత్, వంశీ, ముకేష్ జగదీష్, కార్తీక్, రామకృష్ణ, సుమంత్, మణికంఠ, లోకేష్, భాను, గణేష్, అనిల్, నాని, బుధరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని మహేశ్వరం గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి దేవేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం వార్డ్ కార్యాలయంలో కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొని గెలుపొందిన విజేతలకు గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి దేవేందర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మిడిమాలపు మధు నగదు బహుమానం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు. తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు భూస రాజు, యూత్ సభ్యులు దార సతీష్, మేడి రంజిత్, కావాటి రాకేష్, కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కురుమ కులస్తులు ఐక్యతను చాటుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని కురుమ కులస్తులంతా ఐకమత్యంగా ఉండాలని బీరప్ప కురుమ కులసంఘం అధ్యక్షుడు బుడిగొండ బిక్షపతి పిలుపునిచ్చారు. బీరప్ప కురుమ కుల సంఘం తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులోని అమర వీరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఒగ్గు కళాకారుల ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో బీరప్ప కురుమ కుల సంఘం వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ డివిజన్ లో అత్యధిక శాతం వున్న కురుమలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గా వాడుకుంటాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటైనా కురుమ లంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈసభలో కెంచ కుమారస్వామి, కాట్ల భద్రయ్య, కొరె సుదాకర్, కంకల పృథ్వీ, కంచు ప్రభాకర్ , బీర అశోక్, బాల్ రాజ్, కొరె కుమారస్వామి, బీర అశోక్, దయ్యాల బాల రాజ్, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ పామాయిల్ గెలల ధర రూ.19,400లు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

సెప్టెంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర స్వల్పంగా పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు ఆగస్టు నెలకు గాను టన్నుపామాయిల్ ధర రూ.19,400లు నిర్ణయిస్తూ బుధవారం ధరను ప్రకటించారు. గతనెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.19,107లు ఉండగా ప్రస్తుతం రూ.293లు పెరిగి రూ.19,400లుగా నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ కాళికాదేవి అవతారంలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు బుధవారం 10వ రోజు శ్రీ కాళికా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారికి ఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా కుంకుమ పూజలు చేశారు. చివరి రోజు పెద్దఎత్తున బతుకమ్మలను ఆలయానికి తీసుకువచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ మార్కును చూపాలి

**సయ్యద్ సలీమ్ పిలుపు**

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిపిఐ మార్కును చూపించాలని అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ పార్టీ ఆఫీస్‌లో మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సలీం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో సిపిఐ పార్టీ తన మార్కును చూపించాలని, ఇప్పటినుండే కార్యకర్తలు నాయకులు సమాయత్తమై పనిచేసి వీలైనన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికలకు కూడా ఎంతో సమయం లేదని పట్టణంలో ఉన్న సిపిఐ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుండే కష్టపడి పనిచేసి ఎన్నికలలో వీలైనన్ని స్థానాలలో సిపిఐ పార్టీ నీ గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. మన ప్రజల కోసం చేసిన ఉద్యమాలు, పోరాటాలే మనకు విజయం చేకూర్చి పెడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వారావుపేట మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ అశ్వారావుపేట మండల, పట్టణ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# గోల్ హనుమాన్ దుర్గా దేవిని సందర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి కల్చరల్ ప్రభాత వార్త:



పట్టణంలోని గోల్ హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన లక్కీ డ్రా లో భాగంగా భక్తులకు నిర్వహించిన లక్కీ డ్రా లో విజేతలకు బహుమతులు అందజేశారు ఇందులో భాగంగా మొదటి బహుమతినీ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లక్కీ కూపన్ ఓపెన్ చేసి విజేత పేరు ప్రకటించగా ఎలక్ట్రిక్ స్కూటీ పట్టణానికి చెందిన మదన్ కుమార్ ప్రజ పత్ కు అధ్యక్షుడు ఏశమేనీ గణేష్ యూత్ సభ్యులతో కలిసి విజేతకు ఎలక్ట్రిక్ స్కూటీని అందజేశారు అలాగే రెండు, మూడు బహుమతులు రెండు ప్రెషర్ కుక్కర్లు, 21 మందికి హాట్ బాక్సులు, 50 మందికి అమ్మవారి చీరలు నిర్వాహకులు అందజేశారు ఈ కార్యక్రమంలో 19 వ వార్డు ఇంచార్జ్ న్యాయవాది ఆకుల ప్రవీణ్, ఆకుల మానస, ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ బంగారు కాళ్ళ కిషోర్, మాజీ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, గోల్ హనుమాన్ యూత్ అధ్యక్షుడు ఎశమేని గణేష్, ఉపాధ్యక్షుడు బిజనపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి కనికరపు ప్రవీణ్, బిజినపల్లి శ్రీనివాస్, రామగిరి కార్తీక్, సాయి రోషన్, మారంపల్లి రాజు, తాళ్లపల్లి కృష్ణా గౌడ్, నగురి శ్రీనివాస్, ఎండి కాజా, బజరంగ్ తడాస్, వేముల నర్సయ్య, చందన్ సాయి తదితరులు పాల్గొన్నారు

## దసరా ఏర్పాట్లు పర్యవేక్షణ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



దసరా పండగ సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో స్టేజి,లైటింగ్,జంబి గద్దె పరిసరాల్లో బారికేడ్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మోహన్ బుధవారం పర్యవేక్షి ంచారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..దసరా పండగ రోజున ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు,పరిసర ప్రాంతాల్లో లైటింగ్ అధికంగా పెట్టాలని,జంబి గద్దె పరిసరాల్లో సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే పట్టణ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,టీఎంసీ సోమిడి శివ, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

జనగామ టౌన్, అక్టోబరు 1 ప్రభాతవార్త :

దసరాపండగ సందర్భంగా ఎటువంటి రోడ్డుప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్తగా వరంగల్ సిపి ఆదేశాల మేరకు బుధవారం జనగామ డిసిపి బి.రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని జనగామ చౌరస్తా నందు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ప్రజలు దసరా పండుగను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, మద్యంసేవించి వాహనాలు నడుపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాల బారిన పడుతారని, అదేవిధంగా మద్యంసేవించిన వారే కాకుండా ఎదురుగా వాహనదారులు కూడా ప్రమాదాల బారినపడడంతో కుటుంబాలు వీధినపడుతాయన్నారు. మద్యంసేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠినచర్యలు ఉంటాయని ఈసందర్భంగా డీసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సైలు చెన్నకేశవ, రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గులాబీ జెండా ఎగరేయాలి

ఆశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్ 1

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశానుసారం ఈరోజు మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ అధ్యక్షతన అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు లో మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుండి బి ఆర్ ఎస్ పార్టీ తరుపున జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో పోటీలో ఉండే ఆశావాహుల అభ్యర్థుల పేర్లను సేకరించి జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లి వారి అగేశానుసారం రెండు లేదా మూడు రోజుల్లో వారి పేర్లను అధిష్టానం నిర్ణయం ప్రకారం అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు.

## ఘన్‌పూర్ మున్సిపల్ అభివృద్ధికి చర్యలు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అంచలంచెలుగా అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సుమారు 25పనులు గుర్తించడం జరిగిందని, ఆయా పనులు చేపట్టేందుకు సుమారు రూ.50కోట్లతో ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. రూ.5కోట్లతో మున్సిపల్ ఆఫీస్, రూ.2కోట్లతో టౌన్‌హాల్, రూ.70లక్షలతో ఘన్పూర్ ప్రధాన రహదారి నుండి 100పడకల ఆసుపత్రి వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, రహదారికి ఇరుప్రక్కల డ్రైన్స్‌లతో సిసి రోడ్, రూ.3కోట్లతో బస్టాండ్ ప్రక్కన నుండి గాంధీజీ విగ్రహంవరకు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్‌తో డ్రైన్స్, సిసి రోడ్ నిర్మాణం, రూ.4కోట్లతో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, రూ.1కోటి లతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా పార్క్ అభివృద్ధి పనులు, రూ.2కోట్లతో చాగల్లు, శివునిపల్లిలలో వైకుంఠ ధామాలు, రూ.3కోట్లతో స్టేషన్‌ఘన్పూర్ వైకుంఠధామం, జంక్షన్ల అభివృద్ధికి 1.50కోట్లు, రూ.1కోటి లతో జఫర్గడ్‌కు వెళ్లేరోడ్ నుండి డంపింగ్ యార్డ్ వరకు సింగల్ ఆర్మ్ లైటింగ్‌తో సిసిరోడ్, రూ.7కోట్లతో చేపట్టనున్న పాలకుర్తి వెళ్లేరోడ్, ఎస్సార్ చికెన్, ముదిరాజ్ వాడ, పోచమ్మ దేవాలయం డ్రైన్స్‌ను, రూ.1.50కోట్లతో డంపింగ్ యార్డ్, రూ.80లక్షలతో రైల్వేస్టేషన్, మున్సిపల్ పనులు.రూ.1కోటి లతో జేసిబి, స్వచ్ ఆటోలు, ట్రాక్టర్‌ల కొనుగోలు. రూ.1కోటి లతో రైల్వేస్టేషన్ జంక్షన్ నుండి జగర్ ఫుడ్ రోడ్ వయా శివునిపల్లి కుంట వరకు సిసిరోడ్.రూ.2కోట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా నిర్మించనున్న గ్రంధాలయం. రూ.50లక్షలతో ఓపెన్ జిమ్. రూ.4కోట్లతో శివునిపల్లి లో సిసిరోడ్స్, డ్రైన్స్ రూ.4కోట్లతో చాగల్ సిసిరోడ్స్, డ్రైన్స్, 13,14వార్డులలో 1కోటి లతో సిసిరోడ్స్, డ్రైన్స్, అలాగే 15వార్డ్‌లో 1కోటి లతో సిసిరోడ్స్, డ్రైన్స్. 16,17,18 వార్డులలో 1కోటి లతో సిసి రోడ్స్, డ్రైన్స్ మరో 1కోటి లతో 16వ వార్డ్‌లో సిసిరోడ్స్, డ్రైన్స్ 18,10 వార్డులలో సిసి రోడ్స్, డ్రైన్స్. 1కోటి లతో సిసి రోడ్స్, డ్రైన్స్‌కు ప్రతిపాదనలు రూపొందించామన్నారు. అత్యవసరమైన పనులకు ప్రాధాన్యత ఇచ్చి మోడల్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, డ్రైనేజ్, సి.సి.రోడ్స్, ప్రభుత్వ కార్యాలయ భవనాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రహదారులు విస్తరణ, జంక్షన్స్ అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ వంటి పనులు చేపట్టి ఘన్పూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చి దిద్దుతామని, ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




## గ్రూప్ I ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సన్మానం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



ఇటీవల గ్రూప్1లో వివిధ ఉద్యోగాలు పొందిన మెట్పల్లి పట్టణానికి చెందిన అభ్యర్థులను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించింది.తెలంగాణలో తెలంగాణ ఏర్పడ్డాక విడుదలైన మొదటి నోటిఫికేషన్ గ్రూప్1 లో ఏటీవో గా ఉద్యోగం పొందిన మయూరి, ఎంపీడీవో గా ఉద్యోగం పొందిన బాజోజి శ్రీలేఖ, అలాగే ఎంపీడీవో ఉద్యోగం పొందిన అంగరి రామకృష్ణ కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డైరీ ఇస్తూ వారు సమాజానికి మరింతగా తోడై ప్రజలకు మంచి పనులు చేసి తోడ్పడేవిధంగా విధులు నిర్వహించాలని సూచించారు..కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి చిటికేసి మహేష్ కుమార్, జిల్లా బాధ్యులు గుర్రాల ప్రేమ్ కుమార్,అంకతి లింగారెడ్డి, శ్రీధర్, రఘు, కార్తీక్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుర్గమ్మకు ఘనంగా నారికెలపాల అభిషేకం

మెట్ పల్లి కల్చరల్, స్పోర్ట్స్ ప్రభాత వార్త:



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురోహితులు భాస్కర శర్మ విదూమోళి శర్మ బాలకృష్ణ శర్మ ఆధ్వర్యం లో బుధవారం నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు పదవ రోజు అమ్మవారిని చండి మాతా గా అలంకరించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి నారికెల ల తో అభిషేకం నిర్వహించారు అనంతరం పంచామృతాభిషేకం అష్టోత్తర శతనామావళి కలషా పూజ మరియు వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. అనంతరం. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్షీ ్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమం లో ఏల్మి రవి, ఛఖీనం కేదార్ హిమ వర్ష, నవీన్, హరీశ్, దంపతులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా మహా చండీ యాగం

భూపాలపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నేటికి పదవ రోజుకి చేరుకున్నాయి. ఈ రోజు ఆలయంలో మహా చండీ యాగం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి కుటుంబ సమ్మేతంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత తెలిపారు . మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని అన్నారు . మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు



నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

ప్రారంభించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్ , ఫిర్యాదుల కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్ , ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు



సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట కురుమ కుల సంఘ ఎన్నిక

ఇల్లంతకుంట,ప్రభాతవార్త :



గ్రామ కురుమ కుల సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి.అధ్యక్షులుగా భైరి బాలయ్యను సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షలు ఒగ్గు నర్సయ్య,సలహాదారుగా చెలిమిళ్ల కనుకయ్య,ఉపాధ్యక్షులుగా చెలిమిళ్ల శ్రీను,మ్యాకల ఐలయ్య,ఎగుర్ల రాము, ప్రధాన కార్యదర్శిగా పర్స ఐలయ్య, సహాయ కార్యదర్శిగా భైరీ కనుకయ్య, దయ్యాల రామకృష్ణ , కోశాధికారిగా ఎగుర్ల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా భైరీ రాయమల్లు,ఎగుర్ల శ్యామ్,చుక్క బాబు,పరదా మల్లయ్య,భైరి చిన్న బాలయ్య, ఆడితం బాలయ్య,బండారి మహేష్,భైరి ముత్తయ్యను ఎన్నుకున్నారు.

## గంగాధర క్షేత్రంలో మహా చండీ యాగం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో చండీ మహాయాగం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.చండి మహా యాగంతో పాటుగా,సామూహిక కుంకుమార్చనలు,సుహాసిని పూజ,గంగాధరుడికి విశేష అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గంగాధర క్షేత్రం ఆధ్వర్యంలో మూగు దామోదర అన్నదాన సత్రంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, ప్రముఖ పురోహితులు మూగు నాగరాజు శర్మ,అనూప్ శర్మ, నాగలింగం పంతులుతో పాటుగా భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచములో పెద్ద సంస్థ ఆర్ ఎస్ ఎస్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఆర్ ఎస్ ఎస్ ప్రపంచములోనే అతి పెద్ద సంస్థగా నిలిచిందని ఉమ్మడి జిల్లా విద్యార్థి ప్రముఖ్ లింగమూర్తి తెలిపారు.శతజయంతి ఉత్సవాల్లో మండల కేంద్రములోబుధవారం ఏర్పాటు చేసినకార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే రోజులలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి గ్రామములో శాఖలు మరియు జనజాగరణ,హిందూ సమ్మేళనాలు,యువకుల సమ్మేళనాలు,ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు,కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు, తిరుమలలో ఏడుకొండలను, రామసేతును కాపాడుకోవడం లాంటివి అనేక విజయాలు సాధించామన్నారు.వరదలు, తుఫాను,భూకంప సమయాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం,భారతదేశంతో పాకిస్తాన్,చైనా యుద్ధ సమయాలలో సైనికులకు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సహకారం అందించారని సూచించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథి చొప్పరి రామచంద్రం,ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్,సేవా ప్రముఖ్ బొల్లం ధనంజయ్, ఉపమండల ప్రముఖ్ సార శశికాంత్,వివేకానంద సేవా సమితి మండల అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ రావు,నార్ల రాంకిషన్,ఈదుల రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.






## ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.

## ఘనంగా సెల్ బే షోరూం ప్రారంభోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన సెల్ బే షోరూం ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. పలువురు ముఖ్య అతిథులు ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి షో రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా రియల్ మీ సిఈఓ ఇవాన్ లీ మాట్లాడుతూ సెల్ బే ద్వారా అన్ని రకాల మొబైల్స్ అందరికి అందుబాటులో ఉన్నాయని అన్నారు. తెలంగాణకు చెందిన మొట్ట మొదటి షోరూం సెల్ బే అన్నారు. అన్ని రకాల స్మార్ట్ ఫోన్స్ ఇక్కడ సరసమైన ధరలకే లభించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతీ కొనుగోలుపై రూ.10 లక్షలు విలువ చేసే బహుమతులు గెలుచుకునే కూపన్స్ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒప్పో సేల్స్ డైరెక్టర్ వంశీకృష్ణ, సెల్ బే ఎండి సోమా నాగరాజు, సుహాస్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయానికి రెండు కంప్యూటర్ల అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి రీజియన్ 8 చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక తన జన్మదినం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి రెండు కంప్యూటర్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల సౌకర్యం కోసం ఈ కంప్యూటర్లను బహుకరించినట్లు తెలిపారు. వీటిని నిరుద్యోగులు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి మహమ్మద్ గఫార్, లయన్ రేకులపల్లి సుష్మ, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ మైక్రో కాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్‌లు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ వేల్పుల రమేష్, క్లబ్ సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ డివిఎస్ మూర్తి, లయన్ దుబాసి కుమార్ తదితరులున్నారు.

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
-జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు
-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:









విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షి ంచారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాల యంలోని ఆర్మడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. విజయ దశమి పర్వదినోత్స వం అందరికి సుఖ సంతోషాలు కలిగిం చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు , పోలీస్ అది కారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ పూజాకార్య క్రమాలలో డిఎస్పీలు వెంకట రమణ, రఘు చందర్, రాములు, వెంకటరమణ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీని వాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్సై లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ ముగింపు వేడుకలు

తీరొక్క రంగుల బతుకమ్మలతో ఆడపడుచులు..
కోలాటాలు డీజే చెప్పులతో మార్మోగిన గ్రామాలు..

బీర్‌పూర్ ప్రభాత వార్త:







జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ ముగింపు వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల నుంచి మొదలైన బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో వివిధ రకాల పువ్వులను బతుకమ్మ రూపంలో ఆరాధించి పూజించి చివరి రోజున సద్దుల బతుకమ్మ తో వేడుకలు ముగించుకున్నారు. చివరి రోజున సద్దుల బతుకమ్మ వేడుకలలో బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా పేరించి వారి వారి వాడలలో పెట్టి మహిళలు పిల్లలు పెద్దలు పాటలు పాడుతూ చప్పట్లతో డీజే పాటలతో కోలాటాలతో బతుకమ్మ ఆడారు. తంగేడు, గునుగు, పట్టుకుచ్చులు, బంతి పూలతో పాటు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చి బతుకమ్మలో గౌరమ్మను ఉంచి భక్తిశ్రద్దలతో మహిళలు ఆధ్యాత్మికత చాటారు. పోయిరావమ్మా బతుకమ్మ మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ అద్భుతమైన రాగాలు తీస్తూ చెప్పట్లతో ఊరేగిస్తూ ఊరి చివరన చెరువుగట్ల దగ్గర నీటి కొలనులలో నిమజ్జనం చేశారు. తమ వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలు నువ్వుల పిండి, సత్తుపిండి, పల్లి పిండి తీపి పదార్థాలను సంప్రదాయంలో భాగంగా ఒకరికి ఒకరు ఇచ్చుకొని వాయినాలు చేసుకున్నారు. మహిళలంతా ఒకరికి ఒకరు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బతుకమ్మ వేడుకలలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా మండల పంచాయతీ అధికారి భీమేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీల లో కార్యదర్శులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. బతుకమ్మ వేడుకలు జరుపుకునే చోట చెరువు గట్ల పైన లైటింగ్ ఏర్పాట్లు చేసి ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు చూసుకున్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపోందిస్తాయి

క్రీడలలో ఓటమి ,గెలుపు సహజంగా తీసుకోవాలి
ఓటమి గెలుపుకు నాందిగా భావించాలి
జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

క్రీడలు స్నేహభావాన్ని పెంపోందిస్తాయని , ఓటమి గెలుపు నాందిగా భావించాలని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ అన్నారు . జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి జరుగుతున్న జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ బుధవారం జరుగగా, జగిత్యాల టౌన్ఇన్స్ పెక్టర్ పి.కరుణాకర్ టాస్ వేసి మ్యాచ్ను ప్రారంభించారు. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దర్పణ్ టీం 80 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన స్ట్రీట్ బాయ్స్ టీం 9.4 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించి మ్యాచ్లో విజయం సాధించింది. విన్నర్, రన్నర్ టీంలకు కాంగ్రెస్ నాయకులు ఆడువాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, వ్యాపార వేత్త కొండా లక్ష్మణ్ లు టీం స్పాన్సర్స్ ట్రోఫీలు అందించారు. టోర్నమెంట్లో గణేష్కు బెస్ట్ బ్యాట్స్మెన్ ట్రోఫీ, గుగ్గిళ్ల శ్రీనుకు బెస్ట్ బౌలర్ గా ట్రోఫీని, టోర్నమెంట్ మూడవస్థానంలో నిలిచిన సఫారీ స్ట్రైకర్స్, నాలగవ స్థానంలో నిలిచిన సన్ రైజర్స్ జగిత్యాల టీంలకు ట్రోఫీలను అందించారు. అనంతరం సీఐ కరుణాకర్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. యాంటీ డ్రగ్స్ పేరిట జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ నిర్వహించిన యాకుబ్ సోని, అబ్దుల్ హఫీజ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్లో పాల్గొన్న క్రికెట్ టీముల స్పాన్సర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## దుర్గాదేవిలను దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో మార్కండేయ టెంపుల్ నవదుర్గ సేవాసమితి అమ్మవారిని గౌడ సంఘం ఆధ్వర్యంలో వనదుర్గ సేవసమితి అల్లిపూర్ హనుమాన్ టెంపుల్ ఘోరండ్ల గ్రామాలలో దుర్గదేవి మండపాలలో దేవి నవరాత్రి ఉత్స వాల భాగంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) భవన్‌లో ప్రపంచ వృద్ధుల దినోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలో స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) భవన్లో బుధవారం ప్రపంచ వృద్ధుల దినోత్స వం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ వృత్తులలో ఉన్న సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్, అధ్యక్షుడు ఎల్లా గంగరాజం, డాక్టర్ బి శంకర్, మెట్పల్లి ఇస్కాన్ ప్రతినిధి డాక్టర్ గురుదాస్ ప్రభు జి, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ చక్రధర్, కరీంనగర్ నుండి వచ్చిన శేఖర్ రెడ్డి (సి ఎ), డాక్టర్ సురేష్ పంపి, డాక్టర్ శంకర్, డాక్టర్ చక్రధర్ మాట్లాడుతూ వృద్ధాప్యలో కూడా మన జీవన వ్యవహార శైలి మార్చుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం మాట్లాడుతూ మొదట వీఎన్వోలో 1984లో వయోవృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు జరిగిందని, సీనియర్ సిటిజన్ అనే పదం కూడా ఇదే సదస్సులో మొదటిసారిగా వాడడం జరిగిందని, 1990 డిసెంబర్ 14 తారీకు నాడునాడు ఐక్యరాజ్యసమితి వృద్ధుల కోసం ఒక నిర్దిష్ట ప్రణాళికను చేసి ప్రపంచ దేశాలన్నీ వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని కోరింది. 2004లో జరిగిన స్పెయిన్ దేశంలో జరిగిన 86 దేశాల సమీక్ష సమావేశాలలో వృద్ధుల సంక్షేమ కోసం 46 తీర్మానాలను ఆమోదించింద ని మొదటిసారిగా 1991 అక్టోబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దినోత్స వం అని నిర్వహించారని, అప్పటినుండి అక్టోబర్ 1 ప్రపంచ వృద్ధుల దినోత్స వం గా పరిగణించబడుతుందని, అన్నారు. పెద్దలపట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహార శైలిని పరిగణలోకి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ఈ సమస్యను చర్చించి వృద్దుల దినోత్స వాన్ని జరుపుకోవాలనే ఆవశ్యకతను తెలిపారు.

## జమ్మిచెట్టును నాటిన గ్రామస్తులు

సారంగాపూర్ ప్రభాతవార్త :

మండలంలోని రేచపల్లి గ్రామంలో టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం మందోట ఏరియాలో జమ్మి చెట్టు నాటారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ జయ లక్ష్మారెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి, బేర మహేష్, శ్రీనివాస్ రెడ్డి, శాతల్ల రమేష్, అంజన్న,గంగారెడ్డి,చంద్రామోళి, నరేష్, టైగర్స్ యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు



# నర్సరీలోని మొక్కలను సంరక్షించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

నర్సరీలో పెరుగుతున్న మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.బుధవారం నగరపాలిక ఆధ్వర్యంలో ఎల్ఎండీ సమీపంలో ఏర్పాటు చేసిన నర్సరీని కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా నీటిని అందిస్తూ ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నర్సరీ లో పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రం చేయాలన్నారు.రోడ్డు డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించాలని సూచించారు. పండ్ల మొక్కలను ఉమెన్స్ కాలేజీలో.. ఇతర చోట్ల పలు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పెరిగిన మొక్కలను వృథా చేయకుండా తప్పనిసరిగా నాటించాలన్నారు. వారి వెంట మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్, ఏఈ సల్మాన్ తదితరులు ఉన్నారు.

**స్థల పరిశీలన:**

మున్సిపల్ వాహనాలు నిలుపుదల కోసం కోటి రూపాయలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసేందుకు హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ప్రపుల్ దేశాయ్,మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ కు పలు సూచనలు చేశారు.

**పనులు వేగవంతం చేయాలి**

బాలసదన్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి,అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రి సమీపంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ. రెండు కోట్లతో చేపట్టిన బాలసదన్ భవన నిర్మాణ పనులను నగరపాలిక కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తిచేసి భవనం అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి





సూచించారు.

**వాహనాలకు పూజ**

విజయదశమి పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలో సబ్ స్టేషన్ వద్ద మున్సిపల్ రేకుల షెడ్డులో మున్సిపల్ వాహనాలకు పూజ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక కమిషనర్ ప్రపుల్ దేశాయ్,అర్చకుల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# డీఎస్పీ మహేశ్వరిని అభినందించిన సిపి గౌస్ అలం

**మానకొండూర్, ప్రభాత వార్త :**



మానకొండూరు గ్రామానికి చెందిన మోదం పల్లి మహేశ్వరి అనే యువతీ గ్రూప్1 పరీక్ష ఫలితాలలో డీఎస్పీగా ఇటీవల ఎంపికైంది. బుధవారం కరీంనగర్ సిపి గౌస్ అలం ను డిఎస్పి మహేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేశ్వర్ ని సిపి గౌస్ అలం సన్మానం చేపట్టి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరు ఓ లక్ష్యాన్ని ఎంచుకొని యువత జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఉన్నత చదువులు చదివిన వ్యక్తిని సమాజం గొప్పగా గౌరవిస్తుందన్నారు. డి.ఎస్.పి మహేశ్వరి తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి మంచి ఉద్యోగాన్ని సాధించడం గొప్ప విషయం అన్నారు. తన తల్లి శంకరమ్మ నమ్మకాన్ని కూతురు మహేశ్వరి నిలబెట్టిందన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు. డి.ఎస్.పి మహేశ్వర్ ని మండల యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపి గౌస్ అలం సూచించారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మానకొండూర్ ఎస్సై స్వాతి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానకొండూర్ ఎస్సై స్వాతి తెలిపారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలోని పల్లె మీది బస్టాండ్ వద్ద సైబర్ జాగృత్త దివాస్ కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వాతి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల ఉచ్చుల్లో ప్రజలు పడోదన్నారు. ఫోన్, సోషల్ మీడియా, ఎస్ఎంఎస్ ద్వారా మేము బ్యాంకు ప్రతినిధులమని మోసం చేస్తున్నారని, అధిక తక్కువ ధరలకు వడ్డీ రేట్లు, సులభమైన రుణ ఆమోదం పేరుతో ప్రజలను రుణాలకు ప్రాలోభ పెడతారని, వ్యక్తిగత సమాచారం ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు ఓటిపి వంటి వివరాలు అడగడంతోపాటు ప్రాసెసింగ్ ఇన్సూరెన్స్ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేసి రుణం ఇవ్వకుండా మోసం చేస్తున్నారని




అలాంటి నేరగాళ్లపై జాగ్రత్తగా ఉండాలన్నారు. రుణం మంజూరు కాకుండానే డబ్బులు అడిగితే మోసం జరుగుతుందని ప్రజలు గ్రహించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ, సైబర్ క్రైమ్. జీవో వి. ఇన్ లో గాని, 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## డా.బంగారి స్వామికి ఇండోయుకె

## గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆసియా టుడే వారి ఇండోయుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్ 2025 ను కరీంనగర్ రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మంగళవారం లండన్ పార్లమెంట్ లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నట్లు ఒక ప్రకటనలో బుధవారం ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈ అవార్డ్ కోసం ఆసియా టుడే సంస్థ వారు ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో అత్యున్నత సేవలు అందించిన వారిని ఎంపిక చేసి లండన్ పార్లమెంట్ లో ఈ అవార్డును ప్రధానం చేస్తారు. ఈ అవార్డ్ తో తన బాధ్యత ఇంకా పెరిగింది అని తెలిపారు. వైద్యం అంటే కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అని తెలియజేశారు.తాను ఈ అవార్డ్ సాధించడం వెనుక తన సతీమణి డా.బంగారి రజనీ ప్రియదర్శిని సహకారం, కుటుంబ ప్రోత్సాహంతో పాటు హాస్పిటల్ సిబ్బంది కృషి ఎంతో ఉందనీ వెల్లడించారు.ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గత రెండు దశాబ్దాలుగా సుమారు అరవై ఐదు వేలకు పైగా శస్త్రచికిత్సలు చేసిన అనుభవం, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన తృప్తి ఉందన్నారు.రెనే హాస్పిటల్ వారు సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం తన తల్లి బంగారి లక్ష్మీ స్మారకార్థం పది మందికి పూర్తి ఉచితంగా కీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ నెలలో ఉత్తర తెలంగాణ లో మొట్టమొదటిసారిగా రోబోటిక్ ద్వారా కీలు మార్పిడి శస్త్రచికిత్సను పరిచయం చేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ నగరం ఇప్పుడు అత్యంత వేగంగా ప్రపంచ స్థాయి హెల్త్ కేర్ హబ్ గా ఎదుగుతున్న నగరం.హైదరాబాద్ తర్వాత సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు కరీంనగర్ ఇప్పుడు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారింది. ఆధునిక వైద్య సేవలకోసం హైదరాబాద్ లాంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాబోయే రోజుల్లో వైద్య రంగంలో వచ్చే ప్రతి అత్యాధునిక విప్లవాత్మక మార్పును రెనే హాస్పిటల్ లో తీసుకురావడంలో ఎప్పుడు ముందుంటామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంచార్జ్ ఎంపీఓ సతీష్‌రావు బాధ్యతలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూర్ మండల ఇంచార్జ్ పంచాయతీ అధికారి సాగి సతీష్ రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీఓ కిరణ్ కుమార్ హుజరాబాద్‌కు ఇంచార్జ్ గా బదిలీపై వెళ్లారు. హుజరాబాద్ నుండి బదిలీపై వచ్చి మానకొండూర్ ఎంపిఓ సతీష్ రావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శులు, సిబ్బంది నూతన ఎంపీ ఓ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

### వెళ్లి రావమ్మ బతుకమ్మ

### ఇచ్చుకో వైనము.. పుచుకో వైనము అంటూ మనసులలో బంధాలు కలిపే పండగ

**బుగ్గారం ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బతుకమ్మ పండుగ మహిళలు పిల్లలతో ఘనంగా జరుపుకున్నారు చుట్టు గ్రామాలలో తోపాటు బుగ్గారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు పిల్లలతో మొదలుకొని పెద్దవారి వరకు నూతన దుస్తులతో అలంకారమై రంగురంగు పూలు పేర్చి గౌరమ్మను పెట్టి రకరకాల సద్దులు తయారుచేసుకోని బతు కమ్మ ఉయ్యాలో పిల్లాపాపలతో గొడ్డుగోదలతో మెరుగైన పంటలతో ఆయుర్ ఆరోగ్యలతో కుటుంబాలు ఎటువంటి సమస్యలు దరి చేరకుండా కాపాడు ఉయ్యాలో అంటూ గంగమ్మ నీ బిడ్డను నీ ఒడికే పంపుతున్నాము తల్లి వెళ్లి రామా అంటూ సాగనంపారు



# స్థానిక పోరులో ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది

-- వొడితల ప్రణవ్

-- ప్రజలను మోసం చేస్తున్న బిజెపి... బిఆర్ఎస్ పార్టీలు

-- రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు సంక్షేమ పథకాలను మాట తప్పకుండా... మడమ తిప్పకుండా అమలు చేస్తున్న విషయం ప్రజల గుండెల్లో ఉందని, రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ స్పష్టం చేశారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణన చేసి కామారెడ్డి బిసి డిక్లరేషన్ విజయవంతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం బిసి లకు ఇచ్చిన మాట కట్టుబడి 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సమరంలో ముందడుగు వేసిందని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందాలతో గల్లిలో ఒకమాట... ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతూ.... ఈ రెండు పార్టీలు మోసం చేస్తున్నారని, బిసిల రిజర్వేషన్ల పై ఈ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే బిజెపి ఎంపిలు ఎందుకు కేంద్రంలో ప్రభుత్వం ఒప్పించలేదని ప్రణవ్ బాబు సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆరు నూరైనా... నూరు ఆరైనా... ఇచ్చిన హామీల మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో లేనటువంటి పేదలకు సన్నబియ్యం పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైనందరికి అందజేస్తుందని అన్నారు. రైతులకు రుణమాఫీ 9 రోజుల్లో 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఆయన కొనియాడారు. అలాగే 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల తో పాటు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను యధావిధిగా అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి, నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని ప్రణవ్ స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి నాయకులు గడిచిన 10 సంవత్సరాల కాలంలో వారు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజల ముందు స్పష్టం చేయాలని



ప్రణవ్ బాబు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు గానీ, ఒక్క ఇందిరమ్మ ఇళ్ళు కానీ పేదలకు ఇచ్చిన పాపాన పోలేదని ప్రణవ్ బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏ మొఖం పెట్టుకోని ఓట్లు అడుగుతుందని మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రెండు, మూడు సంవత్స రాలు ఎమ్మెల్సీగా ఉండి, రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా ఉండి హుజురాబాద్ నియోజక వర్గానికి ఈ ప్రాంత ప్రజలకు కౌశిక్ రెడ్డి అభివృద్ధి ఏమిటిలో బహిరంగా చర్చకు సిద్ధమా అని ప్రణవ్ సవాల్ విసిరారు. అన్ని గడిచిన 18 నెలల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరి ఇండ్లలోకి సంక్షేమ పథకాలు వారి గడప దాటయాని, దీనిపై చర్చకు సిద్ధమా అని ఆయన ఆన్నారు. నియోజకవర్గంలో ఎన్నికలు రాగానే హైదరాబాద్ లో ఇంతకాలం మకం వేసి ఒక్కసారిగా గ్రామాల్లోకి వచ్చి సానుభూతి మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడానికి మరోమారు కౌశిక్ రెడ్డి మోసం చేస్తున్నారని ప్రణవ్ బాబు తీవ్రంగా ఆరోపించారు. నీది అలిసిపోయిన గుండె.... ఈ నియోజకవర్గంలో ఇంకా ఏమి సాగదు...!!! నీ గుండెకు రెస్ట్ తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ప్రణవ్ విలేకరులకు సమావేశంలో సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజా పాలన సబ్బండ వర్గాలకు అన్ని విధాలుగా చేయూతనిస్తుందని, కాంగ్రెస్ పాలన మరో 10 సంవత్స రాలు కొనసాగుతుందని ప్రణవ్ బాబు జోస్యం చెప్పారు. హుజురాబాద్ నియోజక వర్గంలో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్థాయిలో వార్డు మెంబర్ మెదలుకొని సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, 5 జడ్పీటిసిలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ప్రణవ్ బాబు జోస్యం చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బిసి డిక్లరేషన్ పట్ల వారి ద్వంద వైఖరి బయటపడుతుందని, బయటికి మద్దతు ప్రకటిస్తూనే లోలోపట కుట్రలు చేస్తున్నారని, 8 మంది బిజెపి ఎంపిలు రాష్ట్రపతి పెండింగ్ ఉన్న బిల్లు గురించి ఎందుకు ప్రశ్నించలేదని ప్రణవ్ బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. బిసిల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలకు 15, 15 కోట్ల రూపాయలు 30 కోట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, వొడితల ప్రణవ్ బాబు ల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ నుండి నిధులు తీసుకువస్తే కౌశిక్ రెడ్డి తానే తీసుకువచ్చినట్లు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. 10 ఏండ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్క పేదవాడికి ఇవ్వని బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని ప్రణవ్ బాబు సూటిగా ప్రశ్నించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, ఉన్నది ఒకే ఒక్క గ్రూపు అని, ప్రతిపక్ష పార్టీలు తమ పార్టీ పై చల్లుతున్న బురద అని ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. నియోజక వర్గంలోని ద్వితీయవర్గ శ్రేణి నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తల మనోభావలకు అనుగుణంగా అందరికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీగా నా చేతుల మీదుగానే బీం ఫామ్లు అందజేస్తామని, అభ్యర్థు లను గెలిపించుకుంటామని, నాయకు లంతా ఒక్కతాటిపై పని చేయాలని ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పై నియోజకవర్గ ప్రజలకు పరిపూర్ణ విశ్వాసం ఉందని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్మన్ పుల్లూరి స్వప్న - సదానందం, హుజురాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ గూడూరి రాజేశ్వరి - స్వామిరెడ్డి, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి - రవీందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలుగూరి కిరణ్, పరశురాం రావు, సుంకరి రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, పెద్ది కుమార్, పూదరి రేణుక శివ, మొలుగూరి సదయ్య, నేరెళ్ళ మహేందర్ గౌడ్, సదానందం, మహిళ మార్కెట్ కమిటి అధ్యక్షులు యేముల పుష్పలత, పుల్ల రాధ, తోట స్వప్న, సీనియర్ నాయకులు తాళ్ళపల్లి రమేష్, తోట రాజేంద్ర ప్రసాద్, సొల్లు బాబు లతో పాటు పలు మండలాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు రావు

ఎన్నికలు ఏవైనా బి ఆర్ఎస్ కే ప్రజలు బ్రహ్మరథం

ప్రజలు కెసిఆర్ పాలన కోరుకుంటున్నారు

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 1:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు డిపాజిట్లు కూడా రావని, ఎన్నికలు ఏవైనా బి ఆర్ ఎస్ కే ప్రజలు పట్టం కడతారని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్షీ ్మనరసింహారావు (లక్ష్మణ్ బాబు) అన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్నికల సన్నాహాక సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిందని తీవ్రంగా విమర్శించారు . రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ప్రకటించిన అమలు కాని హామీలను ప్రజలకు వివరిస్తూ, కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అసమర్థ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు తీవ్రఅన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుకు చెందారని, ఆరుగ్యారెంటీల మోసాన్ని 420 హామీలను ప్రజలకు వివరించాలని, స్థానిక సంస్థల ఎన్నికలె బి ఆర్ ఎస్ కు పునాదులని వివరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో తీళిళీ పార్టీ సత్తా చాటాలి అని మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని అన్నారు ఐకమత్యమే మహా బలం కలిసికట్టుగా పనిచేస్తే విజయం తద్యం అని అన్నారు అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారనీ అన్నారు అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారూ.ఈ కార్యక్రమంలో మలుగు జిల్లా, మండల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రణవ్ సమక్షంలో..కాంగ్రెస్ పార్టీలోకి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలలలోని రాజకీయ పార్టీల నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి లైన్లు కడుతున్నారు... బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలానికి చెందిన ఉప్పులపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు సింగాపూర్ లోని వొడితల ప్రణవ్ బాబు ఇంటి వద్ద ఆయన చేతుల మీదుగా ఆయన చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తమ గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ మాట్లాడుతూ... హుజురాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులైన బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఎవరికి వారు స్వయంగా గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, పార్టీ అభివృద్ధి కోసం తమ వంతుగా స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని గ్రామాల అభివృద్ధిలో సమన్యాయం పాటిస్తున్నారని, పార్టీ మరింత బలోపేతం కావడం తన లక్ష్యం అని ప్రణవ్ బాబు స్పష్టం చేశారు.

### -- మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తా.... ప్రణవ్...

హుజురాబాద్ నియోజకవర్గంలోని మైనార్టీల కోసం గడిచిన 18 నెలల సమయంలో మసీదులు, కమ్యూనిటీ హాల్ లు, కబరిస్తాన్, షాదీఖానా కు 29 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం నుండి మంజూరి చేసి తీసుకువచ్చినట్లు వొడితల ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీ సోదరులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, హుజురాబాద్ నియోజకవర్గంలో మైనార్టీలకు జరుగుతున్న అభివృద్ధి నిదర్శమని అన్నారు. ఈ సందర్భంగా ముస్లీం నాయకులు వొడితల ప్రణవ్ బాబు వారి మసీదుల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా పూలమాలలు వేసి ఘనంగా శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, సొల్లు బాబు, ముస్లీం మత పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పెద్దపల్లి ఎంసిహెచ్‌లో రికార్డు స్థాయిలో ప్రసవాలు

## 250 ప్రసవాలు చేసిన వైద్య బృందం
## వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో సెప్టెంబర్ నెలలో రికార్డు స్థాయిలో ప్రసవాలు జరిగాయి. ఎంసిహెచ్ ఆసుపత్రిలో వైద్యులు సుమారు 250 ప్రసవాలు చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కలుపుకొని 503 ప్రసవాలు నిర్వహించినందుకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని, క్షేత్రస్థాయి సిబ్బందిని బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఆసుపత్రిలో గతంలో డెలివరీలు సరాసరి 130 ఉండగా, సెప్టెంబర్ నెలలో అత్యధికంగా ఆల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీలు జరిగాయని, ఈ సంవత్సరంలోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువులకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఓపీ నెలకి 12,500 ఉండగా, గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730కు చేరుకుందని, దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీ యాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఓపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్, స్కిన్ ఓపీలు రెట్టింపు, కొన్ని విభాగాలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా, ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందని, జనరల్ సర్జరీ గతంలో మేజర్, మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారని తెలిపారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లిలో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్‌లను కరీంనగర్ ఆసుపత్రిలో సర్జరీ చేసేవారని, ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారని తెలిపారు. గతంలో ఈఎన్‌టి, డెంటల్ సర్జరీలు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈఎన్‌టి ప్రొసీజర్స్, 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారని తెలిపారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు, 2డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్‌లు, 164 2డి ఎకోలు చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలలలోపే నమోదు చేశారని తెలిపారు. వీరందరికీ 100 శాతం, నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించారని అన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారని, సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో 72,495 మందికి ఛాతి ఎక్స్ రేలు నిర్వహించారని, ఇందులో 1097 టిబి వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించనున్నారు. ఎన్‌సిడి స్క్రీనింగ్ 416530 మందికి 95శాతంగా స్క్రీనింగ్ నిర్వహించారని తెలిపారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్లచే పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అదనంగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్, బస్తీ దవాఖానాల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు.

## లైబ్రరీని సందర్శించిన మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని మాతంగి కాంప్లెక్స్‌లో మాల సంఘం, టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ లైబ్రరీని మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపండ్ల నరహరి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని సూచించారు. చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉన్న యువతకు ఇలాంటి లైబ్రరీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. లైబ్రరీలో సమకూర్చాల్సిన పుస్తకాల కోసం రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన పరిషత్ ప్రధాన కార్యదర్శి జూపాక పోచం, పెద్దపల్లి ఉద్యోగ సంఘం టీం జనరల్ సెక్రెటరీ అందుగుల రాజేశం, కోశాధికారి నరేష్, మాల సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, పట్టణ అధ్యక్షులు సోగాల వెంకన్న, అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, ముక్క సుదర్శన్, సంకే అశోక్, దావు రమేష్, పిట్టల వెంకటి, అందుగుల లింగయ్య, దాసరి రామస్వామి, ఎరుకల లింగమూర్తి, పంజ అశోక్, పర్ల వినేష్, దాసరి రమేష్, సంబోజు మల్లయ్య, దాసరి వెంకటేశ్వర్లు, భూపెల్లి సుమిత్, ఆలయ ఫౌండేషన్ సభ్యులున్నారు.



## దసరా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

ఎస్ఐ దీకొండ రమేష్



**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలంలో దసరా పండుగను కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమైక్యంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విజయ దశమి సందర్భంగా గ్రామాల్లో జరిగే జమ్మి వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగాలని, అందరూ పరస్పర సహకారంతో పాల్గొనాలని కోరారు ఈ సందర్భంగా యువతకు తెలుపుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండా లని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తు పాడు చేసుకోకూడదని హెచ్చరించారు.

## అలాయ్.. బలాయి పోస్టర్ ఆవిష్కరణ

**గోదావరిఖని,ప్రభాతవార్త:** ఈ నెల 5న గోదావరిఖనిలోని సిరి పంక్షన్ హాల్‌లో సామాజిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఖ్యాతం వెంకట రమణ తెలిపారు. గోదావరిఖనిలోని విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆవరణలో అలాయ్ బలాయ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బండారి రాయమల్లు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు సబ్బు మల్లయ్య, రెడ్డి భాస్కర్, మొండయ్య, అంశాల వీరేశం, దుబాసి బొందయ్య, మామిడి కనకయ్య, ఎండి.ఖాన్, రెడ్డి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా స్వర్గీయ బిరుదు రాజమల్లు జయంతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



అందరి ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి సందర్భంగా పట్టణంలోని అయన కాంస్య విగ్రహానికి వారి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయర మణారావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీడు రాజమల్లు పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, సామాన్య కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే రాజకీయ అవకాశాలు కల్పించిన గొప్ప నేత అనే కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు సతీమణి బిరుదు సుశీల, కుమారుడు కోడలు సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ, బిరుదు అనిల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి ఆర్జీ 2లో 110శాతం బొగ్గు ఉత్పత్తి

జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



2025-26 వార్షికంగా సెప్టెంబర్ ముగింపు వరకు సింగరేణి ఆర్జీ 2లో 33,96,300 టన్నులకు గాను 37,29,675 టన్నులతో 110శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ మాసంలో 8,30,000 టన్నులకు గాను 4,27,485 టన్నులతో 52శాతం బొగ్గు ఉత్పత్తి తీసినట్లు తెలిపారు. అదేవిధంగా ఓబి తొలగింపులో సెప్టెంబర్ మాసానికి కేటాయించిన 39,00,000 క్యూబిక్ మీటర్లకు గాను 35,98,056 క్యూబిక్ మీటర్ల తో 92 శాతం, 202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 2,75,50,000 క్యూబిక్ మీటర్లకు గాను 2,59,58,655 క్యూబిక్ మీటర్లతో 94 శాతం ఓబి తొలగింపు చేసినట్లు వివరించారు. భారీ వర్షాలు కారణంగా ఉత్పత్తి లక్ష్యాలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడడం వల్ల కొంత మేర వెనుకబడి ఉన్నప్పటికీ సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆర్జీ 2కు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారతీయ జీవిత బీమా ఏజంట్ల సమైక్య ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామగుండం శాఖ కార్యాలయంలో యూనియన్ ఆర్థిక కార్యదర్శి అంబాల బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1964వ సంవత్సరంలో ముంబైలో ఈ యూనియన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుండి ఈనాటి వరకు ఏజెంట్ల హక్కుల కొరకు పోరాడుతూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యనిర్వాహణాధికారి గోపతి మల్లేష్ , జోనల్, డివిజన్, బ్రాంచ్, ఐసియు నాయకులు ఆకుల సురేష్, జెవి రమణా రావు, చింతల శ్రీనివాస్, గుడికందుల రవి, పోలే రాజు, చింతం శ్రీనివాస్, కొండపాక శ్రీధర్, వి.తిరుపతి రెడ్డి, బోళ్ల చంద్రశేఖర్, వై.శివ ప్రసాద్, పి.నగేష్, కొల్లూరి మహేష్, బత్తుల మహేష్, కట్ట శ్రీనివాస్, సత్యనారాయణ, రవికాంత్, శ్రవణ్, దుర్గా రావు, యాకూబ్ తదితరులున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన గ్రూప్ 1 ఉద్యోగి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవలే నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టోరేట్‌లోని ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మండలంలోని పలు మృతుల కుటుంబాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి ఆర్థిక చేయూతను అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు. కాట్నపల్లి గ్రామానికి చెందిన ట్రైనీ ల్యాండ్ సర్వేయర్ లింగంపల్లి విశ్వతేజ ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించగా ఉన్న ఒక్క కొడుకు దూరమైన ఆ తల్లి తండ్రులను ఓదార్చి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఇటీవల మృతి చెందిన మాజీ వార్డు సభ్యులు గుండ లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సాంబయ్యపల్లె గ్రామానికి చెందిన మండల మనోహర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కళ్లెపెల్లి అరవింద్ తండ్రి కళ్లెపెల్లి ఆనందం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బిసి కాలనీకి చెందిన కొంకటి సందీప్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి తల్లితండ్రులను ఓదార్చి కుటుంబాన్ని ఆదుకుంటామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్



మాజీ ఎంపిటిసి కట్టే కోళ్ల తార లక్ష్మణ్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందుకాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రాంలీల ను విజయవంతం చేయండి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామ్ లీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటకం మహేష్ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో రాంలీల కార్యక్రమ ఏర్పాట్లను ఎస్సై నరేష్ రెడ్డి కమిటీ సభ్యులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తలు ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో కన్వీనర్లు మోలుమురి రమేష్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, దూస రాము, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, గంగు సంపత్, జాగిరి రాజేందర్, గుడెల్లి లక్ష్మీపతి, మేడి శ్రీనివాస్, గుర్రం ఆనంద రెడ్డి, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్ధవెల్లి శ్రీనివాస్, స్వర్గం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలోనే నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

### ఎన్నికల కోడ్ అమలు !!!ఎస్సై నరేష్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి నిమజ్జనం వేడుకలను నిర్ణీత సమయంలో మాత్రమే జరుపుకోవాలని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని రాత్రి 10 గంటల తర్వాత 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు దేవీ నవరాత్రి నవరాత్రి ఉత్సవాలలో నిర్వహించే నిమజ్జన కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటలలోపు పూర్తి చేసుకోవాలని



కోరారు భక్తులు మండపాల నిర్వాహకులు సహకరించాలని కోరారు రాత్రి10 దాటిన తర్వాత ఎలాంటి అనుమతులు ఉండవని తెలిపారు చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల కు ఈ నిబంధన వర్తిస్తుందని తెలిపారు అందరూ సహకరించాలని కోరారు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు మండప నిర్వాహకులు తీసుకోవాలని కోరారు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగుజాగ్రత్తలు పాటించాలని కోరారు

# మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గాదేవి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** రాంపూర్ శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది వ రోజు బుదవారం శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలోఅలంకరించి పూజలు చేశారు. రాంపూర్ (11) వార్డులో ప్రధాన అర్చకులు డింగిరి సునీల్, అజిత్ లచే అమ్మవారికి మహిషాసుర మర్దిని అష్టోత్తర శతనామావళితోప్రత్యేక పూజ అభిషేకాలు, మహా నారాయణ ఉపనిషత్ హవనము, దేవి నవ రాత్రులు హోమ కార్యక్రమంలో భాగంగా నవగ్రహ హోమాలు,నక్షత్ర హోమాలు, అమ్మవారిఅష్టోత్తర శతనామావళి హోమం, మరియు కనక ధారాస్తావ పారాయణంతో,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సామ ఆయిల్ రెడ్డి రవణమ్మ దంపతులు, కదారి మల్లారెడ్డి దంపతులు, బైరి మహేందర్ రెడ్డిదంపతులు, నరేందర్ రెడ్డి, సూర్య, బద్దం జనార్ధన్ రెడ్డి,జక్కు రణదీప్ గౌడ్, నడికుదురి వీరా బాబు, వణుకూరి సురేష్, ఏనుగు విజేందర్ రెడ్డి, సాయి, రాజేష్, సందీప్, అధిక సంఖ్యలో భక్తుల తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కకు చీర బహుకరణ

### ములుగు జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బుధవారం నాడు మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయం నందు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్ దసరా పండుగ పురస్కరించుకొని చీర బహుకరణ చేసినారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ, మాకు తోబుట్టుతో సమానురాలు అయిన మంత్రి సీతక్కకు ప్రతి ఏటా దసరా పండుగకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ, గత 21 సంవత్సరాలుగా చీర ప్రధానం చేయడం ఆనవాయితీగా జరుగుతుందని సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా అశోక్, సుధాకర్ లకి మంత్రి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లా ముందడు గులో ఉందని, మునుముందు ఎన్నో రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికలలో, కార్య కర్తలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని అన్ని రంగాల్లో గెలిపించాలని కోరినారు. దసరా పండగ కు అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకోవాలని,సీతక్క ములుగు జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# చొప్పదండి వార్త

## దుర్గాదేవి మండపంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త,



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చొప్పదండి పట్టణంలోని మస్జిద్ దగ్గర బోడిగె కృష్ణవేణి వెంకన్న దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వారి ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి సుంకే దీవెన వారి కుమార్తె జాహ్నవి, కుమారుడు దిక్షి త్ లు పాల్గొని అమ్మ వారికి పూజలు చేసినారు...వీరికి కమిటి సభ్యులు బోడిగె కృష్ణవేణి వెంకన్న వారి కుమారుడు వినయ్, కిరణ్ సన్మానం చేసినారు. ఈకార్య క్రమం లో మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీరొద్దీన్, కొక్కుల రాం మోహన్, మంద నర్సయ్య, రాగి మల్లేషం, మాతా, భవాని స్వాములు పాల్గొన్నారు.

## లచ్చయ్యకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ గాయకుడు చీకట్ల లచ్చయ్యను ఘనంగా సన్మా నించారు పట్టణంలోని చిల్లవాడలోని విజయదుర్గ మండపంలో మండప నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మా నించారు మండపంలో అమ్మవారి సన్నిధానంలో ఆయన భక్తి పాటలు పాడి



ఎంతో ఆకట్టుకున్నారు ఆయన పాటల ప్రవాహానికి వారు పరవశించిపోయి ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు పలువురు భవాని మాత స్వాములు భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ దుర్గ భవాని కమిటీకి విరాళం అందజేత

గంగాధర,ప్రభాత వార్త :

మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామంలో శ్రీ దుర్గ భవాని కమిటీ



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా సామాజికవేత్త తుడి లచ్చన్న ఇరువై వేల పదహారు రూపాయలు విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తుడి లచ్చన్న ప్రతి సంవత్సరం అండగా ఉండటం సంతోషకరమని ఆ దుర్గ భవాని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రామన్నపేటలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ

చందుర్తి అక్టోబర్ 1 ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామన్నపేట ప్రీమియర్ లీగ్ (ఆర్ పి ఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం శ్రీధర్ బాబు యువసేన జిల్లా అధ్యక్షులు. మాజీ సర్పంచ్ భీమరాజు కనకరాజ్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ విజేతలకు అలాగే రన్నర్ విభాగంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను కనకరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ దసరా సెలవుల్లో అక్రమానికి విచ్చేసిన ఉద్యోగులకు. విద్యార్థులకు ఉల్లాసం కోసం ఈ క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడం జరిగిందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలని కోరారు. టోర్నమెంట్ నిర్వహణకు కృషిచేసిన కనకరాజుకు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు,

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు సంఘం నాయకులు బుధవారం సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్ హరితను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీం, కోశాధికారులు అందె దేవేందర్, సయ్యద్ కలీంలతోపాటు జర్నలిస్టులు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల అంశాల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గం, ఇల్లంతకుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కార్యవర్గం, ఎల్లారెడ్డిపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సంపత్ కుమార్‌తోపాటు సభ్యులున్నారు.

## ఘనంగా దుర్గామాత బోనాలు

చందుర్తి అక్టోబర్ 1 ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో కచ్చిర్ వద్ద యువసేన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత కు బుధవారం రాత్రి బోనాల పండుగ ఘనంగా నిర్వహించి దుర్గామాతకు బోనాలను సమర్పించారు, ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు,దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత పదవ రోజు బుధవారం మహిశాసురవర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, బోనాల జాతరతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గోగుల రాకేష్ పెద్ద బోనం నృత్యంతో పలువురుని ఆకట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం చంద్రయ్య. తాడిశెట్టి తిరుపతిరెడ్డి. అంబాల శ్రీకాంత్. వికృతి శ్రీనివాస్. గడ్డం తిరుపతిరెడ్డి. డాక్టర్ సత్తన్న. సాగర్ రాజు. ముస్కు మల్లారెడ్డి తోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు,

## అక్రమంగా మాంసం విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త:



గాంధీ జయంతి, దసరా పండగ ఒకే రోజు రావడంతో మాంసం దుకాణాలు, చికెన్ సెంటర్‌లు కోళ్లను, గొర్రెలను కోస్తే చర్యలు తీసుకోవాలని కోరుతూ వేములవాడ సిఐ వీరప్రసాద్‌కు వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ వినతి అందజేశారు. సిఐ వీరప్రసాద్ సానుకూలంగా స్పందించి గాంధీ జయంతి రోజున ఎవరూ అక్రమంగా మాంసం విక్రయాలు చేసే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, ఉపాధ్యక్షులు సయ్యద్ షబ్బీర్, కక్షశాధికారి నందగిరి చంద్రశేఖర్, లీగల్ అడ్వైజర్ మారుపాక నాగార్జున, కార్యవర్గ సభ్యులు గుడిసె ప్రవీణ్ పాల్గొన్నారు.

## బిజెపి ఎడ్ల బండ్ల ప్రదర్శన

వేములవాడ, ప్రభాతవార్త:



దసరా పండగను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణా బుధవారం ఎడ్ల బండ్ల ప్రదర్శన చేపట్టారు. ఆలయం ముందు నుంచి ప్రారంభమైన ఎడ్ల బండ్ల ర్యాలీ మహాలక్ష్మి ఆలయం సమీపంలోని జంబి గద్దె వరకు కొనసాగింది. దాదాపు 20 వరకు ఎడ్ల బండ్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీకి అడుగడుగునా ప్రజల ఘన స్వాగతం లభించింది. ప్రతి సంవత్సరం దసరా రోజున బిజెపి ఆధ్వర్యంలో నాయకులు కాషాయ దుస్తులు ధరించి, ఎడ్ల బండ్ల ప్రదర్శనలో పాల్గొంటారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### ఎంపీడీవో రాధ

చందుర్తి అక్టోబర్ 1 ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని చందుర్తి ఎంపీడీవో రాధ అన్నారు. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్. నామినేషన్ల ప్రక్రియ. ఎన్నికల ప్రచార ఖర్చులు. ఎన్నికల ప్రచారం. ఓటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తదితర అంశాలపై పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రదీప్ కుమార్. జూనియర్ అసిస్టెంట్ రమాదేవి. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బొజ్జ మల్లేశం. మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, దేవ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## కోనరావుపేటలో కొండెక్కిన ఎన్నికల కోడ్

ప్రభాతవార్త, కోనరావుపేట:



ప్రభుత్వం స్థానిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఏన్నికల కోడ్ ఆమల్లోకి తెచ్చినా, కోనరావుపేట మండలం కేంద్రంతో పాటు గ్రామాల్లో కోడ్ ఉల్లంఘనలు బహిరంగంగానే కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వివిధ పార్టీ జెండా గద్దెలు కనిపిస్తుండగా, పార్టీ కార్యాలయాల్లో కూడా జెండాలు ఎగురుతున్నాయి. దీనిపై అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోవడంలేదు. మండలంలో కోడ్ అమల్లో ఉందా లేదా?" అని యువకులు ప్రశ్నిస్తున్నారు.

## ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా సెమీ యాత్ర

వేములవాడ టౌన్ ప్రభాతవార్త :



గత 25 సంవత్సరాల నుండి బిజెపి నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతులలో పండుగలు నిర్వహించుకునేందుకు నిర్వచనంగా ప్రతి పండుగకు కార్యక్రమాలు నిర్వహించడం వారికి వారే సాటి ఈ సందర్భంగా ఎడ్లబండ్ల మరియు బైక్ కార్ ల ర్యాలీతో వేములవాడ పురవీధుల గుండా కాషాయ దళం తొక్కింది అన్నట్లు సేమియాత్ర కొనసాగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయ పండుగలను సంప్రదాయ పద్ధతులలో సనాతన ధర్మాన్ని కాపాడుతూ పండుగలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాపెల్లి శ్రీధర్ కుమ్మరి శంకర్ రేగుల మల్లికార్జున్ సంటి అంజిబాబు బండ మల్లేశం వైభవ్ బాలరాజు సంటి మహేష్ పట్టణ కమిటీ నాయకులు సీనియర్ నాయకులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్, మాజీ మంత్రి జి.రాజేశం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛరనల నడుమ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వేద ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఇలాంటి పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించడం మనలో ఆధ్యాత్మిక స్ఫూర్తిని పెంపొందిస్తుందని, సమాజ అభివృద్ధికి దేవుని ఆశీస్సులు ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

# పార్టీకి సేవ చేశాం ఎంపీపీగా అవకాశం ఇవ్వండి

మాజీ ఎంపీటీసీ మేదరవేన లక్ష్మీ పర్వతాలు యాదవ్

మంథని ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీలో మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు హయం నుండి నేటి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వరకు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రజా జీవితంలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేసిన మాకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మంథని ఎంపీపీగా అవకాశం కల్పించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబులకు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ లు మేదరవేన లక్ష్మీ పర్వతాలు యాదవ్ బుధవారం విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంథని ఎంపీపీ స్థానం బీసీ మహిళకు, లక్కేపూర్ ఎంపిటిసి స్థానం బీసీ మహిళకు రిజర్వుడ్ కావడంతో మాకు ఎంపీటీసీగా ఎంపీపీగా అవకాశం వచ్చింది. కావున మా ప్రజా జీవితాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నుండి తొలుత లక్కేపూర్ ఎంపీటీసీగా పోటీ చేయడానికి అవకాశం కల్పించి, మంథని ఎంపీపీగా కూడా మాకు అవకాశం కల్పించాలని కోరుతున్నాం. గతంలో మేము ప్రస్తుత రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 2000 సంవత్సరంలో ఎంపీటీసీగా, 2006 లో సర్పంచ్ గా, 2014 లో తిరిగి ఎంపిటిసిగా పోటీచేసి గెలిచి ప్రజలకు సేవలందించాం. 2014లో మంథని ఎంపీపీగా పనిచేసే అవకాశం అనివార్య కారణాల వల్ల తృతిలో తప్పిపోయింది. తిరిగి ఇప్పుడు ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది కావున మా అభ్యర్థనను పరిగణలకు తీసుకొని మంథని ఎంపీపీగా అవకాశం కల్పించాలని వారు తెలిపారు. గతంలో ఎంపీటీసీగా, సర్పంచ్ గా ప్రజలకు విద్య, వైద్యం, రోడ్లు, సురక్షితమైన మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, డ్రైనేజీ, రైతులకు సాగునీరు, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రతిక్షణం ప్రజల్లోనే ఉంటున్నాం. గతంలో చేసినటువంటి సేవలను గుర్తుంచుకొని వచ్చేస్థానికి ఎన్నికల్లో అవకాశం కల్పించాలని వారు వివరించారు. గతం నుండి నేటి వరకు తమ రాజకీయ జీవితంపై ఎలాంటి మచ్చలు లేవని, నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించామని వారు తెలిపారు. రాజకీయ జీవితంలో ఎలాంటి ఉన్నత పదవులు చేపట్టలేదని, ఇప్పుడు అవకాశం వచ్చింది కావున మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంథని రాకేష్ పాల్గొన్నారు.

## మంథని వార్త

## పండగపూట మహిళ కార్మిక కుటుంబాల పస్తులు

సిఐటియు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం ముందు నిరసన

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథనిలో ప్రభుత్వ హాస్పటల్ మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు అనంతరం మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు 6 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని అన్నారు బతుకమ్మ పండగ పూట మహిళా కార్మికులు పస్తులతో బతుకమ్మలను ఆడుకున్నారని కనీసం బతుకమ్మ దసరా పండగలను దృష్టిలో ఉంచుకోనైనా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను పస్తులుంచిన కాంట్రాక్టర్ పై మండిపడ్డారు అదేవిధంగా సబ్ కాంట్రాక్టర్ కార్మికులను బలవంతంగా విధుల నుండి తొలగిస్తున్నారని వేతనాలు అడిగిన కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా తొలగిస్తున్నారని కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా జీతంలో సగం కోత విధిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, కార్మికులు శ్రావణ్, భరత్, చంద్రయ్య, రామా దేవి, పూర్ణిమ, ఒదక్క, కార్మికులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎఫ్ హెచ్ ఆర్ సి స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ నల్మాస్ ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మెడికల్ ఏజెన్సీలు వివిధ రకాల కంపెనీల పేరుతో సరఫరా చేస్తున్న నాణ్యతలేని మందుల వల్ల సామాన్య ప్రజానికం ఇబ్బంది పడుతుందని అటువంటి మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఏడి డ్రగ్స్ అధికారులు మామూళ్ల మత్తులో పడి ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారిగా ఎంపిక

ఎంపిడిఓగా ఎంపికైన చిప్ప గణేష్‌కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవలె గ్రూప్ 1లో ఎంపిక అయిన చిప్ప గణేష్ జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన చిప్పగణేష్ 410వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓగా ఎంపికయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు. 2024లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు. నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో ఏసిటిఓగా ఎంపికైన అర్ల సాగర్‌ను కలెక్టర్ అభినందించారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి గంట రాములు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు మండపాలలో దుర్గామాత లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించిన ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ మండల కేంద్రంలోని దుర్గామాత కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గామాత లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గంట రాములు యాదవ్ ను శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు అంత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు దక్షిణాయానంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు అదేవిధంగా మండల ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కే సతీష్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ పెరక సంఘం అధ్యక్షుడు కానిగంటి శంకరయ్య అల్లం సతీష్ బోడ కుంటి రామచంద్రం బుద్దె పోశెట్టి కోటగిరి స్వామి బొంగోని మొండయ్య ఎంబాడి మల్లేష్ తోపాటు నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దసరా సందర్భంగా పెద్దపల్లిలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న జమ్మి కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ జమ్మి కార్యక్రమ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ సాయంత్రం జరిగే జమ్మి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, తహశీల్దార్ రాజయ్య, ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణ రావు, నరేష్, మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ దసరా శుభాకాంక్షలు తెలిపినారు. కమాన్ పూర్ లోని దుర్గాదేవి సన్నిధిలో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బుధవారం ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా దుర్గ దేవిని వేడుకున్నారు.

## అన్నప్రసాద కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ పాత మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో బెంగాల్ గోల్డ్ వర్కర్స్ వారు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, సనా ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నాయకులున్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు సాయంత్రం వేళలో గ్రామ కూడల్ల వద్ద పెట్టి వాటిచుట్టూ వలయాకరంగా చప్పట్లు కొడుతూ రామ రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో.... ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాములాయే చందమామ... అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఆడి పాడారు. ఉదయాన్నే లేచి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి సేకరించి తీసుకచ్చిన తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి, పట్టు కుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పైన గౌరమ్మ ను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు అడిపాడీ సమీపంలోని చెరువులు, వాగులు కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయి రా బతుకమ్మ.. పోయిరావమ్మ... అంటూ సాగానంపి మహిళలు ఒకరికి ఒకరు సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జగిత్యాల ఎలుక బావి వాడ, తులసి నగర్ తదితర ప్రాంతాలతో పాటు రూరల్ మండలం పొలాస లలితామత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి హరిత, పాంపట్టి సులోచన, ఉటూరి అర్చన, వనజ తదితరులు సాంప్రదాయా పద్ధతిలో బతుకమ్మ ఆడారు. అలాగే పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషాలతో జరుపుకున్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సింగాపూర్, ఘన్ముకులతో పాటు తదితర గ్రామాల్లో బుధవారం దుర్గమాత నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్త యువకులు, మహిళలు నృత్యాల మధ్య ఊరేగింపు బయలుదేరి ఆయా గ్రామాలోని వాగులు, కుంటలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన యుప్ టివి అధినేత పాడి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన గడ్డం సదానందం కుమారుడు సాయికృష్ణ మూడు రోజుల క్రితం రైలు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం తమ ప్రతినిధుల ద్వారా సమాచారం అందుకొన్న యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే చల్లూరు గ్రామానికి చెందిన అఖిల్ ఇటీవల అనారోగ్యంతో చెందగా ఉదయ్ నందన్ రెడ్డి మృతి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపి, అఖిల్ కుమారుడి పై చదువుల కోసం స్కాలర్ షిప్ అందిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, అమృత ప్రభాకర్, సమీండ్ల చిట్టి, నవాజుద్దీన్, అప్పని కొమురయ్య, లోకేష్, కుమార స్వామి తో పాటు తదితరులు ఉన్నారు.



## పోలీసులపైనే రౌడీయిజం, గుండాయిజం చేస్తున్న పుట్ట మధు..!

కాటారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

పోలీసులపైనే రౌడీయిజం, గుండాయిజం చేస్తున్న పుట్ట మధు సిబిఐ విచారణను ఎదుర్కోబోయే ఒక నిందితుడు అని మరి కొంతమంది నిందితులకు కితాబ్ ఇవ్వడం వత్తాసు పలకడం సమర్ధించడం ఏమిటని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పుట్ట మధు రౌడీయిజం, గుండాయిజం పోలీసులను సైతం బెదిరించే స్థాయికి చేరిందన్నారు. ఎస్సై, సీఐ, డీఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారులను విమర్శించి భయపెట్టే ప్రయత్నం చేసిన పుట్ట మధు దీనిపై పోలీసు సంఘాలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. పోలీసు విధులలో భాగమే విచారణలు చేయడం, కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం వంటి సంఘటనలు జరుగుతాయన్నారు. కోర్టులో జడ్జి విచక్షణాధికారాలలో భాగంగా బెయిల్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కోర్టు అధికార పరిధిని సైతం ప్రశ్నించే స్థాయికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పుట్ట మధు చేరుకోవడం నిజంగా విడ్డూరం అన్నారు. ఇది కోర్టు అధికారుల పరిధి ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు. ఇలాంటి చిన్న చిన్న అంశాలు కూడా తెలియని వారు రాజ్యాంగం చేత పట్టుకొని రాజ్యాంగం గురించి, చట్టం గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదన్నారు. నీ అల్లుడు కూడా పోలీసు యూనిఫామ్ వేసుకున్న ఒక ఉన్నతాధికారియే అని మర్చిపోకండడని, అది గుర్తు పెట్టుకొని మెదలాల్సిందిగా హితవు పలుకుతున్నామన్నారు. నాటి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నేత ఎనముల రేవంత్ రెడ్డి చట్టాన్ని ఉల్లంఘించే పోలీసుల పేర్లు , రెడ్ బుక్కులో నమోదు చేస్తామని అంటే అప్పటి పోలీసులు సంఘాలు అత్యుత్సాహం ప్రదర్శించి కేసు నమోదు చేసిన విషయం మర్చిపోయారా అన్నారు. మరి నేడు పుట్ట మధు పోలీసులను కించపరిచే విధంగా రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడి నేరాలను ప్రేరేపించే విధంగా నేరస్తులకు మద్దతుగా నిలిచి శాంతియుతంగా ఉన్న ప్రాంతాన్ని అశాంతి రగిలించే విధంగా ప్రేరేపించిన కూడా నేటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం అందుకు పోలీసు సంఘాలు ఉద్యమించకపోవడం నిజంగా బాధాకరం అని అన్నారు. ఇప్పుడు పోలీసులు, పోలీసు సంఘాలతో పాటు రాజ్యాంగ పరిరక్షకులు ప్రజాస్వామ్యవాదులు పుట్ట మధుపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయాలని కోరుతున్నామన్నారు. నాడు మంథని నియోజకవర్గంలో పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక హత్యలు దాడులు జరిగినాయన్నారు. హైకోర్టు న్యాయవాది గట్టు వామనరావు నాగమణి దంపతుల హత్య అత్యంత కిరాతకంగా నడిరోడ్డుపై క్రూరంగా మీ ప్రభుత్వ కాలహాయంలో జరిగిందని, ఆరోజు నువ్వు పోలీస్ వ్యవస్థను వాడుకున్నావు కనుకనే నేడు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పైన విమర్శ చేస్తున్నావన్నారు. నువ్వు నీ కుటుంబ సభ్యుల ప్రోత్బలం తో హత్యలు జరిగినాయని, అందుకు వామన రావు మరణ వాంగ్మూలమే సాక్ష్యం అని, దీనిని గుర్తించే సుప్రీంకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించిం౦్నారు. ఆనాడు నీ అధికా రం అండదండలతో పోలీసు వ్యవస్థను వాడుకొని చలామణి అవుతున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు.

# ధర్మపురి వార్త

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

పెగడపల్లి, ప్రభాతవార్త:



వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష ్యమని ఆర్ఎస్ఎస్ వక్త మర్రిపెల్లి గంగాధర్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ సుద్దపెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గంగాధర్ మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నేదరి లక్ష్మన్, గ్రామ ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు సుద్దాల రాజేందర్, షేరు అంజన్న, శ్రీ రామ్ కరుణాకర్, తేపాల నరేందర్, బాసరవెని రాజకుమార్, పన్నాల మహేష్ ,కోటగిరి వంశీ ముంజ జలంధర్, శ్రీరామ్ వివేకానంద, కారు రాజు, పూర్వ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు చండీ హోమం

ధర్మపురి, ప్రభాతవార్త:



దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు ధర్మపురి పట్టణంలో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూ టిటిడి మంటపం, తిమ్మాపూర్ లోని దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో అమ్మవార్లకు బుధవారం చండీ హోమం నిర్వహించారు. ఇదేం వేళలో అర్చకులు, వేద పండితులు అమ్మవారికి పృథ్వీకలశ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు భక్తులకు రాజేశ్వరి రూపంలో దర్శనమిచ్చారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని, చండీ హోమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని వెంగలాయిపేట, రాములపల్లి, ఆరవెల్లి గ్రామాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు బుధవారం నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి సాంప్రదాయ దుస్తులతో మహిళలంతా ఒక్కచోట చేరి రామ రామ ఉయ్యాలో అని పాటలు పాడుతూ వాడవాడలా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మలను తీసుకొని ఊరేగింపుగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.



# గ్రామాల్లో రాజకీయ వేడి తారుమారైన నాయకుల జాతకాలు


**ఆశావాహుల ఆరాటాలు షురూ**

**గెలుపు గుర్రాలపై పార్టీల వెతుకులాట**

**రగులుతున్న పల్లె రాజకీయం**

ప్రభాతవార్త కొనరావుపేట:






స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదలైంది. సోమవారం పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ జారీతో రాజకీయ పార్టీలు స్థానిక ఎన్నికల్లో పైచేయి సాధించే దిశగా దృష్టి సారిస్తున్నాయి. ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎలాగైనా నెగ్గాలనే ఆలోచనలో దృష్టి కేంద్రీకరించాయి. ఇప్పటికే అభ్యర్థులు ఎంపికై కసరత్తు ప్రారంభించాయి. మొన్నటి వరకు 12శాతం బీసీ రిజర్వేషన్ పై స్పష్టత లేదని ఎన్నికలు వాయిద పడతాయని ఆయా పార్టీల నాయకత్వం భావించింది. దీంతో హఠాత్తుగా ఉన్నట్టుండి రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పై గవర్నర్ ఆమోదం లేకుండానే జీవో నెంబర్ 9 జారీ చేసి లోకల్ బాడీ ఎన్నికలకు సన్నద్ధమైంది.పంచాయతీరాజ్ చట్టం 2014 ప్రకారమే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు విచారణలో ఉండగానే జారీ చేసిన ఈ జీవో నిలుస్తుందా లేదా అనేది సందిగ్ధంలో ఉంది. 42 శాతం బీసీ రిజర్వేషన్ను కోర్టు అంగీతరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారమే ఎన్నికలకు పోవచ్చనే అభిప్రాయంతోనే ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. కోర్టులో తాజా బీసీ రిజర్వేషన్ కొట్టివేస్తే ప్రస్తుత రిజర్వేషన్లలో భారీగా మార్పులు చోటు చేసుకునే వీలు లేకపోలేదు.గ్రామాల్లో రాజకీయ వేడి.. లోకల్ బాడీ ఎలక్షన్స్ పై మండలంలోని ప్రధాన పార్టీలు ముందు నుంచి దృష్టి సారించడంతో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంది కార్యకర్తలకు పదవులు కట్టబెట్టే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలపై ఎక్కువ ప్రాధాన్యత చూపుతున్నారు. ఆయా రాజకీయ పార్టీలు నాయకులకు హామీలు సైతం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో అలకలు, బుజ్జగింపులు, వేరికలకు పెద్ద ఎత్తున అస్కారం ఉంటుంది. గతపది రోజుల క్రితం ప్రతిపక్ష పార్టీ అయినా బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే పార్టీ కండువాలు మార్చారు.నమ్మకాలు.. జాతకాలు!గత కొంతకాలంగా ప్రజల్లో ఎంతో కొంత కలిసి మెలిసి మేమున్నాం.. అంటు ప్రజలకు కావలసిన తోడ్పాటును అందించారు కొందరు నాయకులు గ్రామాలలోని ప్రజలకు తలలో నీ నాలుకగా మెదులుతూ తాము ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజాప్రతినిధులుగా గెలిచి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉన్న నాయకులకంతా 12 శాతం బీసీ రిజర్వేషన్ల వెల్బ మామూలుగా తగలలేదు. దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించడం లేదన్నట్లు మండలంలో వివిధ రాజకీయ నాయకుల పరిస్థితి. మండలంలో 28గ్రామపంచాయతీలలోని సర్పంచ్ రిజర్వేషన్లు, జెడ్పీటీసీ, ఎంపీపీ మొదలైన పదవులకు ఊహించని విధంగా రిజర్వేషన్ రావడంతో బీసీ, ఓసీ నాయకులతోపాటు ఎస్సీ నాయకులకు కూడా గట్టి ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. గత మూడు రోజులుగా గ్రామాలలో ప్రజలకు అందుబాటులోకి రాకుండా ముఖం చాటేస్తూ పండుగ పూట ప్రజలకు దూరంగా కొందరు నాయకులు ఉన్నట్లు సమాచారం. రిజర్వేషన్ నేపథ్యంలో నాయకుల అంచనాలు తారుమారై ఆశలు ఆడియాశలై ఆహర్నిశలు పార్టీ కోసం సొంత పనులను మానుకొని చేతిలోని డబ్బులను నీళ్ళలా ఖర్చు చేసి ప్రజల్లో తిరిగిన నాయకులు రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో నిరాశ చెందుతున్నారు. బీసీ, ఓసి నాయకులంతా సమాజంలో 52 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం సమంజనమేనని భావిస్తున్నారు.నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి సమూహంగా ఉన్నారు .

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజల సుభిక్షం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వార్త:



కనకదుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు మండలంలోని పాండవుల గుట్ట సమీపంలో జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ లు ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాలతో సత్కరించారు.అనంతరం మండల కేంద్రంలోని పాండవుల గుట్ట సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ,వాహన పూజలు**

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :





విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ మహేష్ బి గితే ఆకాంక్షించారు . బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈపూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చంద్రయ్య , డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లు మధుకర్ , యాదగిరి, సి.ఐ లు కృష్ణ, నాగేశ్వరావు , మధుకర్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

**ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్న సిపి గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కమీషనరేట్ కేంద్రంలో దసరా పండగ సందర్భంగా బుధవారం నిర్వహించిన ఆయుధ, జమ్మి, వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన డిజిపిని కలిసిన ఎన్ఎస్యుఐ నేత

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపి గా శివధర్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మెట్ పల్లి కి చెందిన ఎన్ ఎస్యుఐ రాష్ట్ర నాయకులు కోట దుర్గారాజ్ హైదరా బాదులోని డిజిపి కార్యాలయంలో ఆయ నను కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా దుర్గారాజ్ ప్రభాతవార్తతో ఫోన్లో మాట్లా డుతూ రాష్ట్ర పోలీస్ బాస్ గా శివధర్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పోలీస్ శాఖ మరింత పటిష్టమవుతుందని ఆశాభవం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పంచ పరివర్తనతోనే దేశ హితం

**-- టిపియుఎస్ హన్మకొండ జిల్లా**

**ప్రధాన కార్యదర్శి డా. సంగెం శ్రీనివాస్**

కమలాపూర్, ప్రభాత వార్త:



సమాజంలో అన్ని వర్గాలవారు కలసికట్టుగా ఉండాలనే లక్ష్యంతోనే పంచ పరివర్తన్కి ఆర్ఎస్ఎస్ శ్రీకారం చుట్టిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. మునుకుంట్ల శ్రీనివాస్( సంగెం శ్రీనివాస్) అన్నారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామం కాకతీయ విద్యాలయం లో నిర్వహించిన విజయదశమి ఉత్సవం లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సమరసత, పర్యావరణం, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ, పౌర నియమాలు అనే ఐదు విషయాలను సమాజంలో ప్రతి పౌరుడు తెలుసుకొని వాటి ఆచరణకు నడుంబిగించాలన్నారు. దీంతో సమాజంలో సమూలమైన మార్పు వస్తుందన్నారు. అధర్మం పై ధర్మం సాధించిన విజయమే విజయదశమిగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసూరి రామ్మూర్తి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల తపస్సు కారణంగా నేడు దేశం ప్రగతి పథంవైపు నడుస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.